18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 20 అక్టోబర్ 2024 | పేజీలు 14

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, భాజా భజంత్రీల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీవారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం స్వామి వారి ఉత్సవమూర్తులను

మిగతా 2లో



బెల్ట్ పెడితే

# తాట తీస్తాం..

02

ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్‌తో ప్రత్యేక నిఘ..

**సాంప్రదాయ వ్యాపారులకైనా రాజకీయ ప్రోద్భలమున్న.. చట్టం ఒక్కటే..**

**మద్యం ధరలు తగ్గడంతో అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట..**

**ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తో సిబ్బందికి కార్యాచరణ ఆదేశాలు..**

అబ్కారీ శాఖ
సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి




# సమస్యల పరిష్కారానికి చర్యలు..!

### జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయే గిరిజమ్మ సూచించారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో శనివారం జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈవో వెంకట సుబ్బయ్య, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడు తూ జడ్పీ సాధారణ సర్వసభ్య సమావే శంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిం చేందుకు ఆయా శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం జిల్లా లో మూడు నెలల్లోనే 5,098 వృద్ధాప్య పెన్షన్లు, 519 వికలాంగుల పెన్షన్లు తొలగించడం జరిగిందని, ఇంతకుముందు

మిగతా 4లో



### ఐదేళ్లుగా అభివృద్ధికి

# పట్టిన గ్రహణం వీడింది

### పల్లెలకు పండుగ వచ్చింది.. అభివృద్ధికి అడుగులు పడ్డాయి

**ధర్మవరం అభివృద్ధిని మంత్రి సత్యకుమార్ బాధ్యతగా తీసుకున్నారు**

**పల్లె పండుగ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్**

**నేను ఎమ్మెల్యేని కాదు.. మీ కుటుంబ సభ్యుడిని.. మంత్రి సత్యకుమార్**

**ఇక్కడి ప్రజలు, శ్రీరామ్ సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తా**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధికి పట్టిన గ్రహణం వీడిందని.. ఇప్పుడిప్పుడే పల్లెల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన మంత్రి సత్యకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన సత్యకుమార్, శ్రీరామ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 3లో

### పోలీసు అమర వీరుల

# వారోత్సవాలు విజయవంతం చేయండి

- ఎస్పీ వి.రత్న

08



ఈ నెల 21 నుండీ 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.

విద్యార్థులకు అందించేది

# నీళ్లా.. రసమా?



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఒకసారి పై ప్లేట్లో కనిపిస్తున్న దృశ్యాన్ని పరిశీలిస్తే విద్యార్థులు తినేది రసమా? నీళ్ల అన్నమా అన్న అనుమానం కలుగుతుంది. ఇది ఎక్కడో కాదు అనంతపురం నగరంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన్న బీసీ బాలుర హాస్టల్ శుక్రవారం రాత్రి విద్యార్థులకు వడ్డించిన తీరు ఇది. ఈనెల 16, 17 తేదీలలో వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటిం చారు. దీంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోవడంతో హాస్టల్లో తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు తక్కువ ఉన్నారేమో అనుకున్నారు ఏమో కానీ... వార్డెన్ నిర్లక్ష్యమా,,, హాస్టల్ వర్కర్ల నిర్లక్ష్యమా ఏమో కానీ.... విద్యార్థులు నాసిరకంగా, రుచి, నాణ్యత లేని నీళ్ల రసం పెట్టి ఇదే మెనూ.. ఇదే తినాలని అన్నట్లు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ ఈరన్న రాంనగర్ లోని మరో బీసీ హాస్టల్ కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన రెండు హాస్టల్స్ పరవేక్షిస్తున్నారు. బీసీ హాస్టల్ కు మాన్యువల్ హాజరు వేసుకొని బిల్లులు డ్రా చేసుకుంటున్నా విద్యార్థులకు ఇంత నాసి రకమైన, నాణ్యత లోపించిన భోజనం అందిం చడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బిసి సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణ లోపంతోనే వార్డెన్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




# విద్యార్థులతో పరీక్ష రాయించిన వైనం

**డిప్లమో మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ విద్యార్థులకు ఊరట**

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అనధికార అధికారిపై చర్యలు తీసుకోండి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** "విద్యార్థుల జీవితాలతో చెలగాటం" అన్న శీర్షికన శనివారం 'సూర్య నేటి దినపత్రిక'లో వార్తాకథనం ప్రచురితమైన నేపథ్యంలో మెడికల్ కళాశాల యాజమాన్యం వెనక్కు తగ్గింది. అనధికారిక అధికారి వ్యవహా రంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చిన నేపథ్యంలో అతని దిక్కుమాలిన ఆగడాలకు బలైపోయిన ముగ్గురు విద్యార్థులకు ఊరట కలిగిస్తూ శనివారం వారితో ఇంటర్నల్ పరీక్షలను రా యించి వారిని పరీక్షలకు అనుమతించారు. కనీస అవగాహన లేకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వ సర్వజన ఆసు పత్రిలో అనధికారికంగా డిప్యూటేషన్ పై వ్యవహరిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి తన ఇష్టానుసారమైన వ్యవహారంతో విద్యార్థుల జీవితాలతో

మిగతా 2లో

## వేరుశనగ విత్తన గోడౌన్లను తనిఖీ చేసిన ఏవో



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో శుక్రవారం వేరుశనగ విత్తన విక్రయాలకు సంబంధించి గోడౌన్లను మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ తనిఖీ చేయడం జరిగింది. అలాగే కొందరు రైతులుని విచారణ చెయ్యడం జరిగినది ఆయన తెలిపారు.ఈ తనిఖీల్లో భాగంగా గార్లదిన్నె మండలంలో వేరుశెనగ సంబంధించి విక్రయించ దానికి ప్రభుత్వం వారి నుండి ఎవరు లైసెన్స్ పొందలేదని తెలపడం జరిగింది. కానీ కొందరు వ్యక్తులు గోడౌన్లలో వేరుసనగ విత్తనాలని వలచి రైతులకు రబీ కింద సాగు కోసం విక్రయిస్తున్నారు వాటికి ఎటువంటి రసీదులు లేనందువలన దయచేసి గార్లదిన్నె మండలం రైతులందరూ ఇది గమనించి లైసెన్స్ కలిగిన విత్తన వేరుశనగ మాత్రమే తగిన బిల్లు పొంది తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

⏩ మొదటి పేజీ తరువాయి

భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు దీ ర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## దుద్దేకుంట గ్రామంలో వాల్మీకి మహర్శి జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో వాల్మీకి మహర్శి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మహర్శి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పూలతో ఆలంకరించిన ట్రాక్టర్ వాహనంలో చిత్రపటంను ఉంచి వాల్మీకి సోదరీమణులు హారుతుల చేత బూనీ యువకులు పాటలకు నృత్యం చేసుకుంటు పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంరతం వాల్మీకి సోదరులు మాట్లాడుతూ దుద్దేకుంట గ్రామంలో 1985సంవత్సరం నుంచి 2024సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం తప్పుకోకుండా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో వాల్మీకి సోదరులందరూ కలిసికట్టుగా వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నామని వాల్మీకి సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి రత్నమ్మ, మాజీ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, వాల్మీకి పెద్దలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో పప్పుశనగ విత్తనం పంపిణీ

### పాల్గొన్న మండల తెదేపా నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రభుత్వ గౌడన్ వద్ద ఏఓ పృథ్వీ సాగర్, తెలుగుదేశం నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తగ్గుపర్తి రాదాకృష్ణ, మాజీ ఎంపిటిసి కంచరాముడు, నక్కలపల్లి రామ్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ సిబ్బంది శిల్పా, నాగమణి పాల్గోని విత్తన పప్పుశనగ శనివారం పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ బెలుగుప్ప మండలంలో నల్లరేగడి రైతులు విత్తన పప్పుశనగ కోసం 989మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, రైతులకు 1227క్వింటాలు గాను ఇప్పటివరకు 1000క్వింటాలు పప్పుశనగ విత్తనం పంపిణీ చేయడం జరిగిందని ఏఓ పృథ్వీ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పరీక్ష రాయించిన వైనం

⏩ మొదటి పేజీ తరువాయి

చలగాటమాడుతున్నాడని తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో ఈ అంశంపై మెడికల్ కళాశాల ఉన్నతాధికారులు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వైద్యాధికారుల మధ్య నెలకొన్న అనైక్యత వారి ఇష్టానుసారమైన వ్యవహారంతో విద్యార్థుల జీవితాలతో చెలగాట ఆడితే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని ఉన్నతాధికారులు హెచ్చరించారు. అదే విధంగా అనధికారికంగా అధికారిగా వ్యవహరిస్తున్న సంబంధిత కాంట్రాక్టు ఉద్యోగిపై కూడా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇతని వ్యవహారంపై మరిన్ని కథనాలను ప్రచురిస్తాం.

# బెల్ట్ పెడితే తాట తీస్తాం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంత జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న ప్రభుత్వ 127 మద్యం దుకాణాల స్థానంలో ప్రైవేట్ మద్యం దుకాణాలు వెలిశాయి. నూతన మద్యం పాలసీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మరో 9 షాపులు అదనంగా రావడం తో ఈ సంఖ్య 136 కు చేరుకుంది. ఇప్పటికే మందుబాబులు కోరుకున్న విధంగా పేరెన్నికగన్న పలు పాత బ్రాండ్ల మద్యం దుకాణాల్లో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం నుండి ప్రైవేట్ కు దుకాణాలు బదలాయింపు కావడంతో బెల్ట్ షాపులు అధికమవుతాయన్న ఆందోళన సర్వత్ర ఉంది. అయితే దీన్ని అబ్కారీ శాఖ సూపరిం టెండెంట్ రామ్మోహన్ రెడ్డి కొట్టిపారేశారు. ప్రభుత్వ లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల యజమానులు చైన్ లింక్ ద్వారా బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తే తాట తీస్తామని రామ్మోహన్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరించారు. ఇందులో ఎవరికి మినహాయింపు ఉండదని, సాంప్రదాయ వ్యాపారులైనా.రాజకీయ ప్రోద్బలము, ప్రాబల్యం కలిగిన వారికైనా అబ్కారి చట్టం ఒక్కటే అన్నారు. ఎవరైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తే ఎక్సైజ్ శాఖపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశా రు. నూతన మద్యం పాలసీ ప్రారంభమైనప్పటి నుండి బెల్ట్ దుకాణాలు ఏర్పాటు కాకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామన్నారు.



టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు ఇస్తున్న సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి

### ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా కార్యాచరణ ఆదేశాలు..

ప్రతిరోజు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్




కమిషనర్ మునిస్వామి, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, సిబ్బందికి ఆదేశాలు సూచనలు జారీ చేస్తున్నామన్నారు.

### ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ద్వారా నిరంతర నిఘా..

బెల్ట్ షాపులు ఏర్పాటు కాకుండా.. ఇతర రాష్ట్రాల మద్యం అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా ప్రత్యేకంగా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ద్వారా నిరంతర నిఘా ఉంటుందని సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తో పాటు నలుగురు సిఐలు, నలుగురు ఎస్సైలు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి నిరంతర నిఘ ఉంచడంతోపాటు దాడులు నిర్వహిస్తారని తెలిపారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి తీసుకొస్తే సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు బెల్ట్ షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి పునరుద్ఘాటించారు.



## కళ్యంలో ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు

### అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన టిడిపి సీనియర్ నాయకుడు కళ్యం తిప్పే స్వామి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కళ్యం గ్రామంలో శనివారం సిసి రోడ్లు అభివృద్ధి పనులకు టిడిపి సీనియర్ నాయకుడు కళ్యం తిప్పేస్వామి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. హులికల్ పంచాయతీకి 15 లక్షల మేర నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులన్నీ ఉపాధి హామీ పథకం కింద ( ఆర్ జి ఎస్ ) నిధుల తో మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో తిప్పేస్వామి అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిజమైన పండుగ అంటే పల్లెల్లో అభివృద్ధిని ఆయన అన్నారు. అంతేకాకుండా పల్లెల్లో నూతన సందడి కి అభివృద్ధి కారణమన్నారు. గ్రామాల అభివృద్ధి చేస్తేనే అభివృద్ధి పథంలో నడుస్తాయని తిప్పేస్వామి అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజు, మండల ఇంజనీర్ సుధాకర్ యాదవ్, సచివాల ఇంజనీర్ సురేష్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది రామకృష్ణ, నరసన్న, నాయకులు పరమేశ్వర, బంకు పరమేశ్వర, మంజునాథ్, జై రామ్, హనుమేష్, పంచర గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

### - అధికారులు, నాయకులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శనివారం కనకూరు గ్రామం నందు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలన్న మంచి ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమమే పల్లె పండుగ కార్యక్రమం అని నాయకులు, అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రంగప్ప చౌదరి మాట్లాడుతూ పల్లె పండుగ గ్రామ స్వరాజ్యం సాధ్యమని రాష్ట్ర ్రపభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. మారుమూల గ్రామలకు సైతం రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని రోడ్డుకు శంకుస్థాపన చేయడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ పతకం అనుసంధానంతో మంజూరైన కొత్త పనులు సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అలాగే మినీ గోకులం, పశువుల షెడ్డులు, రైతుల పండ్ల తోటలు పెంపకం పనులు, నీటి కుంటలు మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మరాజు, ఈరన్న, ఉమేశ్, మాజీ సర్పంచ్ రామప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువ పల్లి, దుద్దేకుంట హనిమరెడ్డిపల్లి గ్రామల్లో పల్లె పండుగ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట, హ నిమి రెడ్డిపల్లి, కాలువపల్లి, కోనాపురం గ్రామాలలో శనివారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ టి లక్ష్మినారాయణ, ఏపీఓ సూర్యప్రకాశ్, పంచాయతీ రాజ్ ఏఈ పరుశురాం, పంచాయతీ సెక్రటరీలు, టిడిపి నా యకులు మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, సర్పంచ్ రత్నమ్మ పాల్గోని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దుద్దేకుంట గ్రామానికి రెండు సిసి రోడ్లకు 18లక్షలతో హనిమిరెడ్డిపల్లి గ్రామానికి ఒక్క సీసీ రోడ్లకు 8లక్షలతో, కోనాపురం ఒక్కటి ఒక సిసి రోడ్డుకు 2.60లక్షలతో, కాలువపల్లి మూడు సిసిరోడ్లకు 15లక్షలతో భూమి పూజ నిర్వహించారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలు 14వ తేది నుండి 20వ తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తుందని, పల్లెలను ప్రగతి బాటలో నడిపించేందుకు అభివృద్ధి కార్యక్రా మలను చేపడుతున్నామని, సీసీ రోడ్ల పనులు త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పూర్తి అయిన నాలుగు గ్రామాల్లో గ్రామసభలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో రీ సర్వే పూర్తైయిన నాలుగు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తామని ఎమ్మార్వో షర్మిల తెలిపారు. అనంరతం మాట్లాడుతూ ఈ నెల 21వ తేది మరియు 22వ తేదిన గ్రామ సభలు నిర్వహిస్తామని కావున సదరు గ్రామ రైతులు రీసర్వే నందు పరిష్కారం కాని సమస్యలను గ్రామసభల యందు ఆర్జీలు ఇచ్చిన యెడల వాటిని పరిష్కారం చూపగలమని అని తెలియజేశారు. గ్రామ సభలు తేదీలు 21వ తేది ఉదయం 11గంటలకు ఆవులన్న గ్రామం మరియు మధ్యాహ్నం మూడు గంటలకు గుండ్లపల్లి గ్రామం అలాగే 22వ తేది ఉదయం 11గంటలకు కోనం పల్లి గ్రామం మరియు మధ్యాహ్నం మూడు గంటలకు గంగవరం గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామని కావున గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## నేడు పట్టణంలో సత్య సాయి బాబా గ్రామోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నేడు పట్టణంలో స్థానిక బాల సత్య సాయి బాబా మందిరం లో శ్రీ సత్య సాయి అవతార ప్రకటన దినోత్సవాన్ని నేడు (ఆదివారం) భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు సత్య సాయి సేవ సమితి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా అవతార ప్రకటన పురస్కరించుకొని శ్రీ సత్య సాయి బాబా గ్రామోత్సవాన్ని జరపనున్నట్లు సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. గ్రామోత్సవం స్థానిక కాయగూరల మండి నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, పట్టణ పురవీధుల వెంబడి శ్రీ సత్య సాయి బాబా ను ఊరేగించనున్నట్లు వెల్లడించారు. యావన్మంది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వచనాన్ని పొందాలని సేవా సమితి సభ్యులు పిలుపునిచ్చారు.

### ఐదేళ్లుగా అభివృద్ధికి
# పట్టిన గ్రహణం వీడింది

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఎక్కడ చూసినా గుంతలు పడిన రోడ్లతో ప్రజలు నరకం చూశారన్నారు. కనీసం కొన్ని గ్రామాల్లో రోడ్లు చూసి వివాహానికి వధువునిచ్చేందుకు కూడా వెనుకడుగు వేశారన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నాలుగు నెలల్లోనే రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 13వేల 326 గ్రామసభల్లో, 4వేల 5వందల కోట్ల అంచనాలతో 30వేల పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ముందుగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి.. ఏ పనులు చేపట్టాలి, ఎలాంటి అభివృద్ధి జరగాలన్నదే ప్రజలే నిర్ణయించే విధంగా మార్పు తీసుకొచ్చారన్నారు. గ్రామ సభల్లో తీర్మాణం చేసిన తరువాతనే పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్టవుతుందన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని మన మనిషిగా మంత్రి సత్యకుమార్ అభివృద్ధి చేస్తారని శ్రీరామ్ అన్నారు. మరోవైపు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక ఏపీలో మాత్రమే పల్లె పండుగలు జరుగుతున్నాయన్నారు. పండుగలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ గ్రామాలకు నిజమైన పండుగ ఇప్పుడే వచ్చిందన్నారు. ధర్మవరానికి నేను ఎమ్మెల్యేని, మంత్రిని కాదని.. ఇక్కడి కుటుంబ సభ్యుడినని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన నన్ను కేవలం 39రోజుల్లోనే ఆదరించి.. గెలిపించారన్నారు. ఇక్కడి ప్రజలు, పరిటాల శ్రీరామ్ సహకారం మరువలేనని.. వారి సహకారంతోనే ధర్మవరాన్ని అభివృద్ధి చేస్తానని సత్యకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, జడ్పిటిసి కోటి సుధా, చల్ల శ్రీనివాసులు, రామాపురం కేశవ, విశ్వనాథ్, బోయపాటి అప్ప స్వామి, మాల్యవంతం బాబు, ధర్మవరం చిన్నా, గంటాపురం యూత్ ఐకాన్ నెట్టెం అశోక్, డేరంగుల ప్రతాప్, వీర, క్లస్టర్ ఇంచార్జిలు నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.. జాగ్రత్తలు పాటించండి : డా లక్ష్మీనారాయణ



కూడేరు, మేజర్ న్యూస్ : విష జ్వరాలు ప్రబలుతున్నాయి, జాగ్రత్తలు పాటించండని డా లక్ష్మీనారాయణ వెల్లడించారు. కూడేరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మండల ప్రజలకు కొన్ని జాగ్రత్తలు తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలో మార్పులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. కలుషితమైన తాగునీరు, పారిశుద్య లోపంతో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. వాటితో ప్రజలకు జ్వరంతో పాటు దగ్గు, జలుబు, ఆయాసం, వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని తెలియజేశారు. ఎవరు ప్రవేటు ఆసుపత్రులకు పోవాల్సిన అవసరం లేదని, ఇక్కడ అన్ని రకాల రక్త పరీక్షలు, జ్వరాలకు సంబందించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

## గ్రామాల్లో సంతోషం నింపేందుకే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు : ఎంపీడీవో కుల్లాయి స్వామి



కూడేరు, మేజర్ న్యూస్ : గ్రామాల్లో సంతోషం నింపేందుకే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అని ఎంపీడీవో కుల్లాయి స్వామి పేర్కొన్నారు. కూడేరు మండలం ఉదిరిపికొండ, మరుట్ల గ్రామ పంచాయితీలలో పల్లె పండుగ గ్రామ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా సిసి రోడ్లకు ఎంపీడీవో కుల్లాయి స్వామి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుల్లాయి స్వామి మాట్లాడుతూ ఉదిరిపి కొండ పంచాయితీకి 4 సీసీ రోడ్లకు 16.52 లక్షలు, మరుట్ల పంచాయతీ కు 2 సీసీ రోడ్లకు 13.50 లక్షలు ఉపాధి హామీ నిధులు కేటాయించామని తెలిపారు. మొత్తం 14 పంచాయతీలలో సీసీ రోడ్లకు భూమి పూజ, అభివృద్ధి పనులను విజయవంతంగా జరగడం ఆనందం కలిగిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ఎంపీడీవో కుల్లాయి స్వామి, పంచాయతీరాజ్ ఏఈ సి రమణయ్య, ఈవో ఆర్ డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య, ఏపీవో తులసి ప్రసాద్, గ్రామ సర్పంచులు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ

### పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి విజయకుమార్



కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మాపురం పి నారాయణ పురం రైతు సేవ కేంద్రాల యందు గ్రామాల్లో శనివారం రబీకు సంబంధిం చిన జి-11 రకం రాయితీ పప్పు సెనగ పంపిణీ మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఒక రైతుకు గరిష్టంగా ఒక ఎకరానికి 45 కేజీల చొప్పున రాయితీ పప్పుశనగను అందజేయడం జరుగుతుందని 20 కేజీల బస్తా 25% సబ్సిడీ పోను రూ.1410లు చొప్పున రెండు బస్తాలు రూ.2820లకు అందజేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి విలేకరులకు తెలియజేశారు. మండలంలోని తిమ్మాపురం గుటుకూరు గ్రామాల్లోని రైతులు 5 ఎకరాల్లో రబి సీజన్లో పప్పుశనగను సాగు చేస్తారని వర్షాలు తగ్గిన తర్వాత భూమిలో తేమ మద్యస్థంగా ఉన్నప్పుడు మాత్రమే పప్పు శనగ విత్తనాలను విత్తుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ముత్యాల రెడ్డి నారాయణ, సంతోష్ రెడ్డి ఎర్రిస్వామి, సాయికుమార్ రెడ్డి, ఎంఏఓ విజయ్ కుమార్, వి ఏ రాజ్ కుమార్,విహెచ్ఏ సాయి ప్రమోద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు...

### సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి : శాసనమండలి సభ్యులు వై శివరాం రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మేజర్ గ్రామ పంచాయతీ కొనకొండ్ల గ్రామానికి మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా, వీలైనంత త్వరలో పూర్తి చేయాలని శాసనమండలి ప్రి విలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం, కొనకొండ్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ వై . శివరాం రెడ్డి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజలు నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా గ్రామంలో అభివృద్ధి పనులకు రూ 65 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మంజూరైన నిధులతో గ్రామంలో ప్రజల సౌకర్యార్థం 9 చోట్ల సిమెంటు రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గ్రామంలోని స్థానిక మాల వీధిలో ఏర్పాటు చేయనున్న సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనంగా నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, కాలయాపన చేయకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్సీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, మండల ఇంజనీర్ మణిభూషణ్, ఎంపీటీసీ సభ్యులు పాపన్న, ముద్దయ్య, మునయ్య, గ్రామ పెద్దలు రామచంద్ర, లాలప్ప, గురు ప్రసాద్, హనుమంతు, గోపాల్, రామాంజనేయులు, గురు తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శనగ విత్తనం వేయడానికి నవంబర్ 15వరకు అనుకూలంగా ఉంటుంది

### - ఏవో శ్రావణ కుమార్
### తెదేపా నాయకులుచే పప్పుశనగ పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు వ్యాప్తంగా ఉన్న నల్ల రేగడి భూముల రైతులు తమ పొలాలలో పప్పు సెనగ విత్తనం విత్తుకొనడానికి నవంబర్ 15 వరకు అనుకూలంగా ఉంటుందని ఈ అధికారి శ్రావణ కుమార్ రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని 12 గ్రామాలలో ఇంకా హనూమాపురం హనకనహల్ తమ రైతు సేవా కేంద్రాల నందు తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మరియప్ప జయరామ చౌదరి నరేంద్రబాబు ఎస్కే మల్లికార్జున పప్పు శనగ రైతులకు పప్పు సెనగ విత్తనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ . మండలంలోని నల్లరేగడి భూముల రైతులకు 12 గ్రామాల్లో రబీ సీజనకు పప్పు సెనగ విత్తనం రైతులకు 25 శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ చేశామన్నారు. మండలంలోని 2297 మంది రైతులకు గాను వేల తొమ్మిది వందల తొంబై ఎనిమిది క్వింటాళ్ల కు పప్పు సెనగ రైతులు విత్తనం కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారు అన్నారు ఒక క్వింటల ధర రూ.9400లు ఉండగా రూ.2350లు 25 శాతం రాయితీ పోను రూ.7050లు రైతులు చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప, హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, ఎంపీటీసీ నరేంద్రబాబు ఎస్.కె మల్లికార్జున, నాగార్జున, శరభన్న గౌడ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విదేశీయురాలు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ యూఎస్ఏ కు చెందిన విదేశీయురాలు లీడా (60) శనివారం ఉదయం మృతి చెందింది. పుట్టపర్తి లోని సాయి అపార్ట్మెంట్స్ లో ఉంటున్న ఆమె శుక్రవారం ప్రమాదవశాత్తు బాత్ రూమ్ లో పడిపోవుగా తీవ్ర గాయాల పాలైంది. దీంతో ఆమెను పుట్టపర్తి ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆమెను పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య సేవల కోసం ఆమెను అత్యవసర వైద్య విభాగంలో చేర్చారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు వారు తెలిపారు. సంఘటనకు సంబంధించి పుట్టపర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పెన్నహోబిలంలో వేరుశనగ పంట కోత ప్రయోగాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని పెన్నహో బిలం గ్రామ పొలంలో మండల గణాంకాల అధికారిని హేమావతి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ రైతుల సమక్షంలో పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. శనివారం మండల గణాంకాల అధికారిని హేమావతి వ్యవసాయ సిబ్బందితో కలిసి వేరుశనగ పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన కే రామకృష్ణ సొంత పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటను తొలగించి దిగుబడిని లెక్కించారు.5 లి5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న వేరుశనగ పంటను తొలగించి లెక్కించగా 1.650 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. పంట కోత దిగుబడి లెక్కింపులో భాగంగా ఎకరాకు 165 కేజీల దిగుబడి వచ్చినట్లు అధికారులు నిర్ధారించారు. పంటల దిగుబడి ఆశాజనకంగా లేదని అధికారులు తెలిపారు. పంట సాగు పెట్టుబడులు కూడా దక్కవని బాధిత రైతు అధికారుల వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది చిక్కన్న, గోపాల్ నాయక్, గ్రామ రైతులు నరసింహులు, కుళ్లాయప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోమలాపురం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాయదుర్గం సివిల్ జడ్జ్ రమ్య



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా హీరేహళ్ మండలంలో ని సోమలాపురం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని రాయదుర్గం సివిల్ జడ్జి రమ్య శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వసతి గృహ అధికారి శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. బాలుర వసతి గృహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో, మెలుకువలు పాటించాలన్నారు. వసతి గృహంలో పలు రికార్డులను, పరిశీలించారు. వసతి గృహ అధికారి ఏం.శ్రీనివాసులు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చెన్నారాయుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఉరవకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బిఎం. చెన్నారాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా కార్యదర్శి విడుదల చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులుగా గోవిందప్ప, అధ్యక్షులు మల్ల రాయుడు, ప్రధాన కార్యదర్శిగా చెన్న రాయుడు సహాయ కార్యదర్శి హనుమంతప్ప, ఉపాధ్యక్షులుగా కె.ఎర్రి స్వామి వనజమ్మ, ఎర్రి స్వామి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసులు, నారాయణస్వామి, భీమక్క, జ్యోతి వన్నూరమ్మ తదితరులు ఎన్నికైనట్లు వారు తెలిపారు.



## సోషల్ మీడియాలో సమస్య చూసి స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యాన్ని ఫేస్ బుక్ లో పోస్ట్ చేసిన యువకుడు**

**వెంటనే మున్సిపల్ సిబ్బందికి చెప్పి.. శుభ్రం చేయించిన ఎమ్మెల్యే**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మీ ఇంటికి మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజా సమస్యలు పరిష్కారంలో వేగంగా స్పందిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్... ఇప్పుడు సమస్య ఏ రూపంలో తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తున్నారు. తాజాగా అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో గల పల్లవి టవర్స్ ఎదురుగా ఎక్కడిక్కడ చెత్తాచెదారం పేరుకుపోయిందంటూ ఫేస్ బుక్ లో నగరానికి చెందిన మండోజీ బాబా ఖాన్ పోస్ట్ చేశారు. అక్టోబర్ 17వ తేదీన పోస్ట్ పెట్టాడు. ఈ విషయం ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించారు తక్షణం మున్సిపల్ సిబ్బంది అక్కడికి వెళ్లి చెత్తాచెదరం శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇలా ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడా.. చెత్త చెదారం లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన 12 గంటల లోపే అక్కడ పరిష్కారం చూపించడం పై బాబా ఖాన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి అనంతపురం నగర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానంటూ తిరిగి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీలాంటి చురుకైన ప్రజా ప్రతినిధులే కావాలి... సమస్య ఉన్నట్లు మీ దృష్టికి రాగానే నాకెందుకులే అని అనుకోకుండా స్పందించి.. సమస్యను గంటల వ్యవధిలోనే పరిష్కరించిన మీకు చాలా చాలా ధన్యవాదాలు సర్ అంటూ పోస్ట్ చేయడం... దానికి ఎంతోమంది లైక్ చేయడం కనిపించింది.

## జడ్జి నేతృత్వంలో వసతి గృహం ఆకస్మిక తనిఖీ



**పామిడి మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ను గుత్తి సీనియర్ సివిల్ జడ్జి యం.కాశీ విశ్వనాథాచారి నేతృత్వం లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు గుత్తి న్యాయ సేవాసమితి అధ్యక్షుడు 6వ అదనపు జిల్లా జడ్జి (ఎఫ్ఎసి) బి.సాదుబాబు ఆదేశాల మేరకు గుత్తి సీనియర్ సివిల్ జడ్జి యం.కాశీవిశ్వనాథాచారి తనఖీ చేయడంజరిగింది.హాస్టలు వంటగది, లెట్రీన్ బాయురూములు, రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా వార్డనుతో ప్రభుత్వం నుంచియు పిల్లలకు అందవలసిన సంక్షేమాలన్నీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రత్యేకంగా పిల్లలతో వసతులు బాగున్నాయా అన్నం సరిగా పెడుతున్నారా టిపెను పండ్లు వగైరాలు అందుతున్నయా అలా అందని ఎడల ఏమైనా ఇబ్బందులు పడుతున్నా ఒక అర్జీ రూపంలో గుత్తి కోర్టు ఉన్న మండల న్యాయ సేవాసమితి యందు పిర్యాదు చేయండి తక్షణమే సహాయ చర్యలు తీసుకుంటామని పిల్లలకు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్యానల్ అడ్వికేట్ విసి.గంగాధర్ కుమార్, టైపిస్టు ఎస్.షాదక్ వలి,హాస్టల్ వార్డన్ ఆదినారాయణ, పారా లీగల్ వాలంటీర్లీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి : ఎంపీడీఓ తేజోత్స్న



**పామిడి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పల్లె పండుగ చేపడు తోందని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. మండలంలోని జి కొట్టాల. ఎదురూరు. పాల్యం. తండా గ్రామంలో శనివారం పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రూ.55 లక్షల అంచనా మొత్తం గల వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసులు రెడ్డి. నారాయణస్వామి జింకల సంజీవ. ముసలి రెడ్డి. హమాలీ గోపాల్ సునీల్. శివ. లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

**అమ్మాయా? అబ్బాయా?**

## అని అడగడం.. చెప్పడం కూడా నేరమే

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము డాక్టర్ బి దేవి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా వైదొరక శాఖ ఛాంబర్ నందు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు స్కానింగ్ సెంటర్లో గర్భస లింగ నిర్ధారణ జరిగినట్లయితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇందుకు ఎటువంటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతి స్కానింగ్ సెంటర్ నందు అమ్మాయా? అబ్బాయా? అని అడగరాదు! చెప్పరాదు! అడగడం, చెప్పడం చట్టరీత్యా నేరం అనే స్లోగన్ తో గల ఫ్లెక్సీ హాస్పిటల్ కు వచ్చే వారికి కనిపించే విధంగా ప్రదర్శించాలి/ ఏర్పాటు చేయాలి. అలాగే లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యంగా ఆయా గ్రామాల పెద్దలు స్వచ్ఛంద సంస్థలు వారి సహకారము, సమన్వయంతో ఆశాలు ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ప్రత్యేకమైన పోస్టర్లు కరపత్రాలు తయారుచేసి అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ప్రదర్శించాలని తెలిపారు. ఆర్డిటి సంస్థ డాక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ సమాజంలో లింగ నిష్పత్తి అసమానతలను తొలగించడం కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలను అన్నిశాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. డాక్టర్ శ్రీదేవి పిడిఎఫ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధించుటకు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు అరికట్టుటకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు . అడ్వైస్ రీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ముఖ్యంగా అవగాహన కలిగించే పోస్టర్లు ఫ్లెక్సీలు కోర్టు నందు బ్యాంకు నందు ఎమ్మార్వో ఆఫీస్ నందు ప్రజలు గుమి గూడే ప్రాంతాలైన బస్టాండ్లు, బ్యాంక్‌లు, కోర్టులు, ఎమ్మార్వో ఆఫీస్లు, ఎండిఓ ఆఫీస్ లో ప్రదర్శించాలని లేదా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ అనుపమ జేమ్స్ జిజిహెచ్ నుంచి శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ రేణుక చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్, పాతాలజిస్టు లక్ష్మీదేవి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ హరినాథ్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీ గురుమూర్తి, డెమో త్యాగరాజు, గంగాధర్ ఆరోగ్య విద్యా బోధకులు వేణు, షఫీ, విజయ్, వెంకటేష్, కిరణ్ మరియు లీగల్ అడ్వైజర్ ఆషారాణి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అర్హత ఉండి ఆన్లైన్లో మంజూరై వచ్చిన పెన్షన్లను ఎందుకు తీసేసారు అనేది సభకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ చెక్ డ్యామ్ లు, ఫారంపాండ్లు, ఇతర పనులు చేపడతామని, భైరవానితిప్ప ప్రాజెక్ట్ లో ప్రాధాన్యతగా నీటి నిల్వకు చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్లు తొలగింపునకు సంబంధించి కోర్టు ఆర్డర్ ఉందని, దాని ప్రకారం ప్రకారం నోటీసులు అందించాలని, నోటీసులు వచ్చిన వారు జవాబు ఇవ్వాలని, నోటీసులు ఇచ్చిన వారికి అధికారుల స్వయంగా వెళ్లి వివరాలు వివరంగా తెలియజేయాలన్నారు.

**చెరువులను హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలతో నింపాలి : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న చెరువులను హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలతో నింపాలని, ముఖ్యంగా కొత్తచెరువు, బుక్కపట్నం మండలంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు.

**పెన్షన్ తొలగించాలంటే లబ్ధిదారులకు అర్థమయ్యేటట్లు తెలియజేసి తొలగించాలి : మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు**



మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు మాట్లాడుతూ మడకశిర బ్రాంచ్ కెనాల్ నీరు ఇవ్వాలన్నారు. గతంలో అనర్హులకు పెన్షన్లు ఇస్తున్నారని, అనర్హులకు పెన్షన్లు తొలగించి అర్హులకు అందించాలన్నారు. ఏదైనా పెన్షన్ తొలగించాలంటే పారదర్శకంగా, అర్థమయ్యేటట్లు లబ్ధిదారులకు తెలియజేసి తొలగించాలన్నారు. .సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల వ్యవసాయ అధికారులు ఉమామహేశ్వరమ్మ, సుబ్బారావు, డీఆర్డీఏ పిడిలు ఈశ్వరయ్య, నరసయ్య, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్**

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉర్దూ బాష అభివృద్ధి మరియు సాహిత్య విభిన్న విభాగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి నవంబర్ 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మౌలానా అబు ల్ కలాం ఆజాద్ జాతీయ స్థాయి పురస్కారం, డా. అబ్దుల్ హఖ్ ప్రాంతీయ స్థాయి పురస్కారం అందజేయునట్లు జిల్లా మైనారి సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. మైనారిటీ వెల్ఫేర్ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవం జరుపుకుంటున్న నవంబర్ 11 అత్యుత్త మ సేవలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పురస్కారం (రూ.1,25,000 ప్రోత్సాహక సర్టిఫికెట్ సర్టిఫికేట్ మరియు మెమెంటో) డాక్టర్ అబ్దుల్ హబ్ ప్రాంతీయ స్థాయి పురస్కారం (రూ.1,00,000 ప్రోత్సాహక, సర్టిఫికేట్ మెమెంటో) అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రనికి చెందిన ఉర్దూ సాహితీ వేత్తలకు, పండితులకు (స్కాలర్), కవులు, పాత్రికేయులకు విమర్శ, పరిశోదన, గద్య బోధన మరియు ఉర్దూ సేవలకు ఇలా వివిద విభగాలలో సేవలు అందించిన అరుగురికి జీవిత కాల సాఫల్య పురస్కారాలు అందించనున్నారని ఆయన తెలిపారు. ఉర్దూ బాషాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్న ఉపాద్యాయులకు, ఉత్తమ ఉపాద్యాయ పురస్కారం మరియు ఉర్దూ భాషలో అత్యున్నత శ్రేణిలో రాణించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారం కూడా అందించనున్నారని తెలియజేశారు. పురస్కారముల కోసం దరఖాస్తులను ఉర్దూ అకాడమీ ద్వారా జారీ చేయబడిన దరఖాస్తు ఫారం పూరించి పాఠశాలకు చెందిన ఉపాద్యాయులు , ప్రధానోపాద్యాయులు డి.ఇ.ఓ/డిప్యూటీ డి.ఇ.ఓ ద్వారా, ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలకు చెందిన ఉపాద్యాయులు కళాశాల ప్రిన్సిపల్ మరియు డి.ఇ.ఓ./ ఆర్.ఐ.ఓ ద్వారా, విశ్వ విద్యాలయ ఉపాద్యాయులు ప్రిన్సిపల్/ రిజిస్టర్ ద్వారా ప్రమాణ ప్రతులను జతపరుస్తూ ఈనెల 25 లోపల, జీవిత సాఫల్య పురస్కారము కొరకు రాష్ట్రనికి చెందిన ఉర్దూ సాహిత్యవేత్తలు, పండితులు (స్కాలర్), కవులు పాత్రికేయులు, విమర్శ పరిశోదన గద్య బోధన మరియు ఉర్దూ సేవకులు కూడా ప్రతిపాదనలను పంపాలని మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. చిరునామా డాక్టర్. మహమ్మద్ మస్తాన్, డైరెక్టర్/ సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ, డోర్ నెంబర్. 76-1- 6ఏ/182, మాలవికా విల్లా, హెచ్.బి. కాలనీ, భవానీపురం, విజయవాడ-520012 అనే చిరునామాకు స్వయంగా లేదా పోస్ట్ /కొరియర్ ద్వారా పంపాలని ఆయన తెలిపారు.



## 24న అనంతకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డింపు ఎడ్విన్ జోనాథన్ జి రాక

**అనంతపురం వైద్యం మేజర్ న్యూస్ :** బెంగళూరులోని ఎస్తేరు ఆర్వి హాస్పిటల్ నుండి నిపుణులైన కార్డియాలజిస్ట్ డాక్టర్ డింపు ఎడ్విన్ జోనాతన్ జి ఈనెల 24వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రానికి రానున్నారు. 24న సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు గంగా, గౌరి థియేటర్ వద్ద ఉన్న సత్యం డయాగ్నస్టిక్ సెంటర్లో ఆయన సేవలందించను న్నారు. అపాయింట్మెంట్ కొరకు 085542 78133 నంబర్ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



# విద్యార్థులు క్రీడలలోనూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## – ఎస్కేయూ రిజిస్ట్రార్ రమేష్ బాబు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రీడలలోనూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎస్కేయూ రిజిస్టర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఎస్.బి .ఎన్ కళాశాల ప్రెసిడెంట్ రమణారెడ్డి, కార్యదర్శి నిర్మలమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర రాజు, ఎస్కే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ జెస్సి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఎస్కే యూనివర్సిటీ పరిధిలో క్రీడా పోటీలను నిర్వహించి వారిని అంతర్ యూనివర్సిటీల క్రీడా పోటీలకు ఎంపిక చేయడం గర్వకారణమని తెలియజేశారు. ఎస్కే యూనివర్సిటీ క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ తమ సత్తాను చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల క్రీడా పోటీలను వారు ప్రారంభించారు.

# ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక జీసెస్ నగర్ లో ఉన్న ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ఛైర్మన్ సి. చక్రధర రెడ్డి మాట్లాడుతూ రక్తమార్పిడి విషయంలో రక్తం ఖచ్చితమైనగ్రూపు చాలా ముఖ్యమని, రోగి స్వీకరించే రక్తం రక్త వర్గానికి సరిపోని రక్త వర్గాన్ని కలిగి ఉన్న రోగికి రక్తాన్ని అందించినట్లయితే, అది రోగి యొక్క రక్తంలో ఇంట్రావీనస్ క్లంపింగ్‌కు కారణమవుతుంది, ఇది ప్రాణాంతకం అని తెలిపారు. అందుకే విద్యార్థులు తమ రక్త గ్రూపు తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా దాదాపు 440 కుపైగా విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేసి గుర్తింపు కార్డులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎన్ ఏవి. ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, ఏవో శ్రీనాథ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మోహన్ కృష్ణ,భాస్కర్ , ఎన్ఎస్ఎస్ అధికారులు జి. ఆనంద్ బాబు, ఎస్. పురుషోత్తం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సుహేల్, పూజిత, హర్షిని ,ఇందుసాయి , విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ముస్లింలకు సముచిత స్థానం

## కేయం షకిల్ షఫీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పట్టణం లోని నూరని మస్జీద్ ప్రాంగణం లో గల మద్రస నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ ఉపాధ్యాయుల నియామకానికి పది కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ , మహమ్మద్ సారీఫ్ , ఫరూక్ ప్రేత్యాకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అల్ హాజ్ కె.ఎం షకీల్ షఫీ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం గతంలో కూడా ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని అలాగే ఈ కూటమి ప్రభుత్వ అధికారంలో వచ్చిన తర్వాత దాదాపు కొద్దిరోజుల లోపే అనేక పథకాలు మరియు అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వంది అని తెలియజేస్తూ ముస్లిం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఒక్కో మద్రాసకు ముగ్గురు విద్యావాలెంటీర్ల ,మరియు దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 185 మద్రాసలు ఉండగా ఒక్కో మద్రాసలో ముగ్గురు చప్పున 555 మంది విద్యావాలెంటీర్లని నియామకం ప్రతిపదన సిద్ధం చేసినందుకు గాను, ఉర్దూ మధ్యమా పాఠశాల అందుబాటులో భాష టీచర్లు, ఇలా అనేక పథకాలను అడగకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ముస్లిం సమాజానికి పెద్దపీటవేశారని తెలిపారు. అలాగే అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అభివృద్ధి పథంలో వెళ్తున్నారని తెలియజేశారు, ముస్లిమ్స్ మత పెద్దల , అందరి తరుపున ధన్యవాదములు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రాక ముందు.. వచ్చాక.. మార్పు మీరే చూడండి..

– ఐదేళ్లుగా పరిష్కారం కానీ రోడ్ల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం...
– పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత..
– మీ గ్రామాల్లో ఏ పనులు చేయాలో... నిర్ణయం మీదేనన్న సునీత...

**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాక ముందు గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంది.. ఈ నాలుగు నెలల పాలనలో ఎలా ఉందో మీరు మార్పు గమనించాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగాంగా శనివారం ఆమె రామగిరి మండలంలో పర్యటించారు. నసనకోట పంచాయతీ గంగంపల్లి ఎస్టీ కాలనీలో 20లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు, 48.50లక్షల జిల్లాపరిషత్ నిధులు మొత్తం 68.50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గతంలో గ్రామాలకు రోడ్డు వేయాలని.. ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పైగా మేము మంజూరు చేయించిన రోడ్లు కూడా వేయనివ్వకుండా కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను వెళ్లగొట్టారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మాత్రమే 25కోట్లు ఇచ్చారన్నారు. గ్రామాల్లో ఏ పనులు చేపట్టాలన్నది.. గ్రామస్థులే నిర్ణయించే విధంగా



గ్రామ సభలు కూడా నిర్వహిం చామన్నారు. ప్రజల భాగస్వామ్యం తోనే ఈ ప్రభుత్వం చేపట్టబోయే పనులు ఉంటాయన్నారు. నాణ్యతలో ఎక్కడ లోపం ఉన్నా ప్రశ్నించే హక్కు మీకుంటుందన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు పూర్తి కాగానే.. మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు. మరోవైపు గంగంపల్లి తాండాలో కమ్యూనిటీ భవనం, అంగన్వాడీ భవనం, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, డి పోతన్న నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, గంగంపల్లి గంగాధర్, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## – విధినిర్వహణలో వారు చేసిన సేవలు మరువలేనివి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విధినిర్వహణలో వివిధ కారణాలతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో అదనపు ఎస్పీ అడ్మిన్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు(బెనిఫిట్స్), అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల గురించి, కుటుంబ స్థితి గతులు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్పీ మట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మరణించిన సిబ్బంది కుటుంబాలతో సమన్వయం చేసుకుని వారి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా కుటుంబాలకు పోలీసుశాఖ



ఎల్లప్పుడు సహాయ, సహకారం అందిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఆర్ ఐ మధు, ఆర్ ఎస్ ఐ రమేష్ నాయక్ , జిల్లా పోలీసు పరిపాలన కార్యాలయం ఏ.ఓ శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్ , సావిత్రమ్మ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ పోలీస్ అమర వీరుల కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# లా విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి..

## – ఎస్కెయూ విసికి విన్నవించిన ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ అసోసియేషన్..

**అనంతపురం , మేజర్ న్యూస్ :** లా విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను త్వరితగతిన నిర్వహించాలని ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ అసోసియేషన్ సభ్యులు వడ్డే రామకృష్ణ, జిపి అనిల్ కుమార్ లు డిమాండ్ అభ్యర్థించారు. ఈ మేరకు శనివారం వారు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు ఉపకులపతి అనిత, రిజిస్టర్ రమేష్ బాబులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆరో సెమిస్టర్ రివల్యూషన్ ఫలితాల్లో ఫెయిల్ అయిన ఆరవ సెమిస్టర్ తో పాటు ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించి ఏడాది సమయం వృధా కాకుండా చూడాలని అభ్యర్తించారు. అలా వీలు కాని పక్షంలో ఇన్స్టెంట్ ఎగ్జామ్స్ కైనా అనుమతి ఇచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఉపకులపతి అనిత స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ సభ్యులు పని భూషణ్హేమంత్ రాజు, చంద్ర,భాస్కర్, రవి జయరాజ్ మధు, న్యాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# తలుపుల ఎస్సై నరసింహుడు బాధ్యతల స్వీకరణ



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మండల నూతన ఎస్సైగా నరసింహుడు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. పట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై గా విధులు నిర్వహిస్తూ తలుపులకు బదిలీపై వచ్చారు. ఎస్సై నరసింహుడు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి తమను సంప్రదించాలన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వ హిస్తే అలాంటి వారిపై ప్రజలు తమకు సమాచారం చేరవేయాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# చినుకు రాలితే కరెంటు కట్

**- విద్యుత్ అధికారులపై విరుచకపడ్డ ప్రజలు**

**-లైన్ మ్యాన్ ల కొరతతో ఇబ్బందులు పడుతున్నరైతన్నలు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం అంటానే కరెంట్ కష్టాలకు పెట్టింది పేరుగా మారింది పగలైనా రాత్రయినా ఏ టైం అయినా సరే చినుకు రాలిందంటే సరఫరా కట్ చేసి ప్రజలు నానా ఇబ్బందులుకు చేస్తున్నారు. కనేకల్ మండల కేంద్రానికి ఇద్దరు లైన్ మాన్లు ఉండే చోట ఒక లైన్ మాన్ ని ఉంచి అతను కూడా పల్లెలనుండి రావడం వలన కరెంటులో లోపాలు వచ్చినప్పుడు అతను వచ్చేంత వరకు వేచి చూడాలిసిన పరిస్థితి ఏర్పడింది. ఉన్న ఒక్క లైన్మెన్ పైన సోషల్ మీడియా వేదికగా ప్రజలు లైన్ మాన్ అందుబాటులో ఉండడం లేదని ఫోన్ ఎప్పుడు స్విచ్ ఆఫ్ లో ఉంటుందని సక్రమంగా పని చేస్తే చేయండి లేదంటే రాజీనామా చేసుకొని పోవండి కనేకల్ ప్రజలును పిచ్చివాళ్లను చేస్తున్నారంటూ వినియోగదారులు బహిరంగంగా పోస్టులు పెడుతూ విద్యుత్ అధికారులను ఎండగడుతున్నారు. కరెంటు ఏఈ కూడా వినియోగదారులకు అందుబాటులో లేకుండా ఉంటారని తమ విద్యుత్ సమస్యల కోసం విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఏఏ లేకపోవడంతో పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని వినియోగదారులు ఆవేదన వ్యక్తపరిచారు. కరెంట్ బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ అధికారులకు ప్రజలకు నాణ్యమైన కరెంటు ఇచ్చే దానిపై లేకుండా పోయిందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుం టున్నారు. ఎక్కడా లేని విధంగా ఒక కనేకల్ మండ లంలోనే ఆకాశము నుండి భూమి పైకి చినుకు రాలిందంటే చాలు టక్కుమని కరెంటు పోతుంది. కరెంటు పోయిందంటే చినుకు రాలిందని అర్థం ఇష్టానుసారంగా కరెంటు తీస్తూ ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్న పై అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందేలా పై అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**కనేకల్ టౌన్ లైన్ మ్యాన్ ను వివరణ** లైన్లో సమస్యల వలన అప్పుడప్పుడు కరెంటు పోవడం వాస్తవమే అన్నారు సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండడం పై అడుగగా సెల్ఫోన్ బ్యాటరీ సరిగా లేదని ట్రాన్స్ఫర్ పై పనులు చేయడం వలన చార్జింగ్ పెట్టుకున్న కూడా టైం లేదని త్వరలోనే నూతన బ్యాటరీ తీసుకొని 24 గంటలు సెల్ ఫోన్ అందుబాటులో ఉండేలా చూస్తానని ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చూస్తానని లైన్మెన్ వివరణ ఇచ్చారు.

## రూ.10ల నాణేం ఉపయోగించుకోవాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క వినియోగదారుడు పది రూపాయల నాణేం ఉపయోగించుకొని, క్రయ విక్రయాల్లో పది రూపాయల నాణేంను మార్చాలన్నారు. కెనెరా బ్యాంకు 2 వ మేనేజర్ సురేష్, స్థానిక నాయకులు పేర్కొన్నారు. శనివారం తేదేపా నాయకులకు ద్వీతియ మేనేజర్ సురేష్ పది రూపాయల నాణాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమందేపల్లి మండల వ్యాప్తంగ ప్రతి షాపులో పది రూపాయల నాణేం తీసుకోవాలని, క్రయ విక్రయాలలో పది రూపాయల నాణేం వాడలన్నారు. ప్రజలకు అవగాహ కల్పించి, ఖచ్చతంగ పది రూపాయల నాణేం క్రయవిక్రయాలు జరిగేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధలీంగప్ప, నాయకులు, డివి ఆంజనేయులు, పట్టణాద్యక్షుడు వడ్డి సూరీ, బొజ్జప్ప పాల్గొన్నారు.

## వానవోలు గ్రామ పంచాయతీలో పంట కోత ప్రయోగాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామ పంచాయతీ నందు క్రాప్ కటింగ్ ప్రయోగాలు నిర్వహించడం జరిగినది. ఈ గ్రామంలో ఇద్దరు రైతుల పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించడం జరిగినది. తుకములు వేయగా రైతు కె సురేంద్రకు 5.20గ్రాములు, రైతు కె విశ్వనాథ్‌కు 4.50గ్రాములు రావడం జరిగినది. ఈ పంట కోత ప్రయోగాలను మండల వ్యవసాయ అధికారి బి మునికృష్ణ, ఎఇఓ డి మల్లికార్జున, ఆర్ఎస్‌కె సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## క్రికెట్లో సత్తా చాటిన ధర్మవరం జట్టు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ఆర్డిటి నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్‌లో భాగంగా ధర్మవరంలో పెనుకొండ అండర్-16 అమ్మాయిలు జట్టు, ధర్మవరం అండర్-16 అమ్మాయిలు జట్టు క్రికెట్లో తలపడ్డాయి. ఇందులో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ధర్మవరం జట్టు 30 ఓవర్లలో 287/3 పరుగులు చేసింది. ధర్మవరం జట్టులోని తేజు దీపిక 142 (103) పరుగులతో సత్తా చాటింది అని కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదుపరి బ్యాటింగ్‌కి దిగిన పెనుకొండ జట్టు 16.4 ఓవర్లలో అలౌట్ అవడం జరిగిందన్నారు. ధర్మవరం జట్టు 246 పరుగుల తేడతో విజయం సాధించింది అని తెలిపారు. ధర్మవరం జట్టులోని చందన 3 వికెట్లు, బృంద 3 వికెట్లు చేశారన్నారని కోచ్ రాజశేఖర్ తెలియజేశారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పురుగుల మందు సేవించి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటు చేసుకుంది. వైద్యులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామానికి చెందిన భవ్య శ్రీ (17) అను యువతి వంకాయ చెట్లకు వాడుతున్న పురుగుల మందును సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు వెంటనే కనుగొని గోరంట్ల ప్రభుత్వానికి తరలించారు. అయితే ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చెన్నాపురం గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. శనివారం వాల్మీకీ జయం తినీ పురస్కరించుకున్న వాల్మీకీ సోదరులు ఈ సందర్భంగ పలువురు మహిళలు జ్యోతులు మోసుకుంటు గ్రామ పుర వీధులలో తిరుగుతు, వాల్మీకీ మహర్షి విగ్రహనికి జ్యోతులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం విచ్చేసి వాల్మీకీ జయంతిలో పాల్గొన్నారు. రామాయాణాన్ని రచించి వాల్మీకుల గొప్పతనాన్ని ప్రపంచానికీ చాటీన వాల్మీకీ జయంతిలో పాల్గోన్నందుకు సంతోషంగ ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో అద్యక్షులు కొల్లప్ప, యూత్ నరసింహముర్తి, వెంకటేషు, రామాంజి, శ్రీనివాసులు, మారుతి మమత (ఉపసర్పంచ్ మాగెచెరువు) నారాయణప్ప, వైసిపి యూత్ నరసింహమూర్తి, అంజినేయులు, వెంకటేషులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## కూలిన పాతమిద్దె



**ధర్మవరం, మేజర్ న్యూస్:** వరుసగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంకు చెందిన షేక్ బాను పాత మిద్దె శుక్రవారం రాత్రి కూలిపోయి ంది. బారీ వర్షాలకు బాగా తడవడం వల్ల రాత్రి ఉన్నఫలంగా కూలిపోయింది. ఆరు తే కూలుతున్న మొదలు కావడంతో షేక్ బాను, కుటుంబసభ్యులు బయటకు పరుగులు తీశారు. దీంతో ప్రమాదం తప్పింది. ఇంటిలోని వస్తువులు, బియ్యం, ఇతర సామాగ్రితడిసిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుదాకర్, నాయకులు భీమనేనిప్రసాద్ నాయుడు, టైలర్ గోపాలు కూలిన మిద్దెను పరిశీలించి రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తహసీల్దార్ నటరాజ్ కూలిన మిద్దెను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు.

## ధర్మవరం రూరల్ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రూరల్ ఎస్ ఐగా శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నరేంద్ర రొద్దం మండలానికి బదిలీపై వెళ్లారు. దీంతో బత్తలపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాసులు ధర్మవరం రూరల్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్ర తలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. ముఖ్యంగా ఫ్యాక్షన్ గ్రామా లపై నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఎలాంటి వారైన శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికడదాం..




**రామగిరి మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఎన్జీవో ఏ 21 మరియు పాస్ సంస్థ మదర్ తెరిసా సొసైటీ సంయుక్తంగా శనివారం మండలంలో మానవ అక్రమ రవాణాన్ని నిర్మూలించడం కోసం ప్రభుత్వ మరియు కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ ను నిర్వహించడం జరిగింది. మానవ అక్రమ రవాణాన్ని బానిసలకు సంఘీభావంగా ప్రకటిత సంస్థ నలుపు దుస్తులతో, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. వాక్ ఫర్ ఫ్రీడమ్ 2017 మూమెంట్ ఇండియా ద్వారా భారతదేశానికి తీసుకొని రావడం జరిగింది. ఇది సామాజిక దుర్బలమైన పిల్లలకు విద్య, పట్టణ యువతకు మానసిక ఆరోగ్యం, పర్యావరణ మరియు మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో పాస్ సంస్థ సీఈవో రామప్ప, కోఆర్డినేటర్స్ ఇందిరా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్, కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ సౌమ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కిరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపు...



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని మాదాపురం గ్రామం నుంచి గంగం పల్లి గ్రామం వరకు పెరిగిన కంప చెట్లను టిడిపి మండల నాయకులు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కలసి జెసిపి ద్వారా కంప చెట్లను తొలగించారు. రోడ్డు కిరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్ల వలన వాహనదారులకు చాలా ఇబ్బందులు కలిగేవని, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువుపల్లి గ్రామంలో ‘పల్లె పండుగ’

**-సీసీ రోడ్డుకు భూమి పూజ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రెడ్డిచెరువు పల్లి పంచాయతీ రెడ్డి చెరువుపల్లి గ్రామంలో పల్లే పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్డు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిడిమామడప్ప, స్టోర్ డీలర్ రమణ నరసింహమూర్తి, తిప్పన్న, చలపతి, వెంకటరాముడు, సచివాలయ సిబ్బంది, ఇఓఆర్డి, ఎన్ఆర్‌జిఎస్ జెఇ మోహన్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ బాను, పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్, ఇంజనీర్ లావణ్య రెడ్డి, చెరువుపల్లి పంచాయతీ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గోన్నారు.

# వివిధ గ్రామాల్లో పల్లె పండుగ



గార్లదిన్నె మేజర్ న్యూస్: మండలం పరిధిలోని పెనకచర్ల ఎర్రగుంట్ల పెనకచర్ల డాం గ్రామాలలో శనివారం పల్లెపండుగ, పంచాయతీ వారోత్స వాలను నిర్వహించినట్లు ఎంపిడిఓ యోగానంద రెడ్డి తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణంనకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడు తూ...గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగానే సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీనివాసులు, యు ఆర్ డి దామోదరమ్మ ,ఏపీఓ నాంచారమ్మ , సచివాలయం ఇంజనీర్ జగదీష్ ,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని అల్లా పల్లిగ్రామపంచాయతీలో శనివారం "పల్లె పండగ"వార్షికోత్సవాల భాగంగా టిడిపి, బిజెపి, జనసేన నాయ కులతో కలిసి ఎంపీడీ వో రాబర్ట్ విల్సన్ పండ్ల తోటలు పెంప కానికి శ్రీకారం చుట్టా రు. ఈ సందర్భంగా టిడిపి బిజెపి నాయకులు మాట్లా డతూ ఎన్డీఏప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఉపాధి హామీ నిధులతో గ్రామాల అభివృద్ధి పనులకు నాంది పలికినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంతో గ్రామా లకు మహా దేశ మొద లైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ వో ఆర్డి కేశవరెడ్డి, ఏపీవో సుధాకర్, ఈఏ ఆంజనేయులు,టెక్నికల్ అసిస్టెంట్ నాగముని, రాజేంద్ర, పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ పూజారి రమణ, గ్రామ సర్పంచ్ మకాం వెంకటరమణ, అల్లాపల్లి గ్రామ పంచాయతీ నాయ కులు బోయపల్లి శివారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆర్ఎంపీ కృష్ణమూర్తి, డీలర్లు గౌరపురం రమణ రెడ్డి, శివ నారాయణ, రాజగోపాల్, స్కూల్ కమిటీ చైర్మన్ మావిటీ రాజేష్, సుధాకర, రమణ నాయక్, రైతులు నాగరాజు , చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మైదుగోళం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మైదుగోళం గ్రామం నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సం దర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాల నుండి రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున నూతనంగా మైదుగోళం గ్రామమునకు రోడ్డు మంజూరుకై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి నూతన రోడ్డు నిర్మాణానికి కావాల్సిన విధులను మంజూరు చేసినందుకు ఎంతో రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా మైదు గోళం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని గ్రామస్తులు , సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, పంచాయతీ సెక్రటరీ నాగరాజ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతికి అండగా పల్లె పండుగ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పంచాయితీల అభివృద్ధి లో భాగంగా పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెట్టిన సందర్భంగా చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామపంచాయతీ లక్ష్మీపురంలో రోడ్డు నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, నందీశప్ప బేకరీ గంగాధర్, పంచాయతీ కన్వీనర్ రఘు, మాజీ సర్పంచ్ చెన్నమ్మ, నంజిరెడ్డి, గంగిరెడ్డి, శంకరెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మీదేవి ఐటిడిపి ఆది, లక్షీపురం గంగాధరప్ప, నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# శభాష్ పోలప్ప... అంటూ ప్రజలు ప్రశంసలు

**- డీఎల్డీఓ పోలప్ప వరుసగా సచివాలయాల తనిఖీలు - విధులలో లేని ఉద్యోగుల పట్ల కఠిన చర్యలు**
**- సచివాలయాల తనిఖీలతో ఉద్యోగులు ఉరుకులు పరుగులు - డీఎల్డీఓ పోలప్ప పనితీరును ప్రశంసిస్తున్న ప్రజలు**
**- కదిరిలో నాలుగు సచివాలయాలు తనిఖీ.. సిబ్బంది పనితీరుపై మండిపాటు**



**కదిరి, మేజర్న్యూస్ :** కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సచివా లయాల సిబ్బంది పనితీరు అధ్వానంగా మారింది. సచివాలయాల ఉద్యోగులు సమయపాలన పాటించక పోవడం, విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, తమ ఇష్టానుసారంగా ప్రజలతో మాట్లాడడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం ఆ రోజులు మారాయి.. కదిరి డీఎల్డీఓ పోలప్ప బాధ్యతలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం. గతంలో పనిచేసిన అధికారులు, మండలాల ఎంపీడీఓలు సచివాలయ సిబ్బంది పనితీరు పట్టించుకోలేదు. కానీ డీఎల్డీఓ పోలప్ప గత వారం రోజులుగా సచివాలయాలను విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. విధుల కు సక్రమంగా హాజరు కాని సిబ్బందిపై కఠిన చర్యలు చేపడుతున్నారు. సమయ పాలన పాటించకపోతే వారికి ఆ రోజు వేతనం కట్ అయ్యేలా చర్యలు తీసుకొంటున్నారు. ఇన్నాళ్లు ఆడిందే ఆట..పాడిందే పాట అన్న రీతిలో సాగిన సచివాయాల ఉద్యోగులు.. డీఎల్డీఓ పోలప్పచర్యలతో ఉరుకులు.. పరుగులు పెడుతున్నారు. పోలప్ప తీసుకొం టున్న చర్యల కారణంగా గ్రామీణ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. శనివారం డీఎల్డీఓ పోలప్ప పట్టణంలోని షహమీరియా వీధి, ఆర్ఎస్ రోడ్, వలిసాబ్ రోడ్లోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆయా సచివాలయాల్లోని ఉద్యోగుల హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. మూమెంట్ రిజిస్టర్లో ఎక్కడికి వెళ్తున్నారనే సమాచారం తెలపకపోవడంతో వారిపై మండి పడ్డారు. మీరు ఇలాగే కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకొంటామని సిబ్బందిని హెచ్చ రించారు. ప్రజలకు సేవ చేయడానికి ఉం డాలని స్వలాభం కోసం వచ్చి పనిచేస్తు న్నారా? అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బంది సమయ పాలన పాటించ కుండా సచివాలయాలనికి రావడంతో డీఎల్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు కార్యాలయంలో ఉండాలని లేనిపక్షంలో వారికి ఆరోజు వేతనం కట్ చేసేలా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఇప్పటికే కదిరిరూరల్ మండలంలో పలు సచివాల యాలను డీఎల్డీఓ తనిఖీ చేసి, సిబ్బందిని గాడి పెట్టారని మండల ప్రజలు పేర్కొం టున్నారు. కదిరి నియోజకవర్గంలో అన్ని సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేయడానికి డీఎల్డీఓ సిద్ధమవడం జరిగింది. దీనితో సచివాలయాల సిబ్బంది విధులు మార్పులు వస్తాయని ప్రజలు ఆశగా ఎదరుచూస్తున్నా రు. డీఎల్డీఓ పోలప్ప మరింతగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం పథకాలు వర్తింపుకు కృషి చేస్తారని ప్రజలు ప్రశంసలు కురిసిస్తున్నారు.

# అగళి మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు



**అగళి మండలం న్యూస్ :** మండలంలో శనివారం,రోజు కూటమి ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమం ఇనగలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ , తొణసనపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అగళి మండలం టిడిపి అధ్యక్షులు కుమారస్వామి.సీసీ,రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం,పశువుల షెడ్లు బౌండరీ ట్రెంజ్ ఫారం ఫండు వంటి అభివృద్ధి పనులకు,శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడానికె పల్లె పండుగ వారోత్సవాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందని మరియు గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మరో మూడు నెలల్లో పనులు పూర్తిచేయాలన్నదే కూటమి ప్రభుత్వం, ఉద్దేశమని గత ఐదేళ్లలో జగన్ పాలనలో రాష్ట్రం వెనుకబడడమే కాకుండా అభివృద్ధిలో పదేళ్లు వెనుకకు వెళ్ళిందని చంద్రబాబు పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలియజే శారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గుండుమల తిప్పేస్వామి. ఆధ్వర్యంలో,మడకశిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కుమారస్వామి కష్టర్ ఇంచార్జ్ శివకుమార్,ఏపీవో శివన్న,బీసీ సెల్ ఉపాధ్యక్షులు, నందకుమార్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, నాగరాజు సన్నప్ప కృష్ణప్ప,నరసింహప్ప తిప్పేస్వామి వీరకేతప్ప హనుమంతు సచివాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూములు రీ సర్వే చేసి రైతులకు న్యాయం చేయండి

**- తహసిల్దార్ కరుణాకర్కు రైతుల వినతి పత్రం**



మడకశిర, మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో జగనన్న ఇచ్చిన పట్టా పుస్తకాలు తప్పుల తడకగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కళ్ళు మర్రి గ్రామంలో శనివారం భూ సమస్య లు పరిష్కారం కోసం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కరుణాకర్ హాజరయ్యారు. జగనన్న భూ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సభకు హాజరైన రైతులు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో కల్లు మర్రి పంచాయితీ మొదట ఎంపిక చేసి జగనన్న భూ సర్వే చేశారు. అనంతరం రైతులకు జగన్ ఉన్న ఫోటో పట్టాదారు పాస్ పుస్తకం, భూ వివరాలు తప్పుల తడకగా ఉన్న పాస్ పుస్తకాలను చూసి అప్పట్లో రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి, సచివాలయం ముందు వాటిని కాల్చివేశారని రైతులు గుర్తు చేశారు. భూములు పక్కాగా రైతులకు ఎవరి భూమి ఎంత ఉందో విడివిడిగా పాస్ పుస్తకాలను ఇవ్వాలని రైతులు అధికారులను కోరుతున్నారు. పట్టా పాస్ పుస్తకాలు అన్ని తప్పుల తడకగా ఉండడంతో బ్యాంకులో రుణాలు తీసుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములు పక్కగా సర్వే చేసి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వాలని తహసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కరుణాకర్ మాట్లాడుతూ, భూ రికార్డులను పరిశీలించి రైతుల సమస్యలకు సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమ తమ పూర్తి వివరాలతో వినతి పత్రాలను అందజేయాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరుణాకర్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు,సచివాలయం సిబ్బంది, పంచాయతీ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

**– రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అభివృద్ధి, హక్కులు, సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలి**

**– జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో శనివారం జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈవో వెంకటసుబ్బయ్య, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయ విభేదాలు పక్కన పెట్టి అభివృద్ధి కోసం, ప్రజలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కుల కోసం, సంక్షేమం కోసం అందరి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఆ దిశగా మీరు చేస్తున్న ప్రయత్నానికి అందరికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. సమావేశంలో అనేక విషయాలు ప్రస్తావించారన్నారు. ముఖ్యంగా రైతాంగంకి సంబంధించిన సాగునీటి వ్యవస్థ, హెచ్ఎల్సీ ద్వారా గాని, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా గాని సాగునీరు అందించాల్సిన అవసరం గురించి, గౌరవ శాసనసభ్యులు చెప్తున్నారని, . స్పందించే అధికార గణం, రెండు జిల్లాల కలెక్టర్లతో



మాట్లాడుతున్నామని, అనేక సమస్యల మీద ప్రస్తావించడం, ప్రజలతో నుంచి గాని లేదా సమస్యల్ని శాఖకు సంబంధించినవి కాకుండా ఇతర ఇతర సమస్యల మీద కూడా నిరంతరం మాట్లాడుతు న్నామన్నారు. ప్రజలకు త్రాగునీరు అందించాలని, ప్రజల సమస్యలను తీర్చాలని, మనం ప్రజాసేవక వచ్చాం అనే విషయాన్ని అధికారులు అందరూ గుర్తుంచుకోవాలన్నారు.

ఇటీవల డెవలప్మెంట్ మంత్రిని కలిసినప్పుడు అధికారుల నుండి గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపాదనలు రాలేదని తెలిపారు. కావున త్వరితగతిన ప్రతిపాదనలు పంపితే కేంద్రము ప్రయారిటీ ప్రకారము ఆమోదిస్తారన్నారు. పంచాయతీకి సంబంధించిన చెక్ డ్యాములు, వాటర్ షేడ్స్, చెరువులు, మరమత్తులు, భూగర్భ జలాలను పెంపొందించుకునే విధంగా అడుగులు వేస్తున్నామని, తద్వారా భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. పీహెచ్సీ గురించి పుట్టపర్తి శాసనసభ్యులు అడిగారని, రాష్ట్రంలో 30 వేల జనాభాకు ఒక పీహెచ్సీ ఉండాలంటే, మా లెక్కల ప్రకారం 26 వేల జనాభాకు ఒక పీహెచ్సీలు ఉన్నదని, కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరే రకంగా ఉన్నాయని, ఉదాహరణకు ముదిగుబ్బ మండలం రాష్ట్రంలోనే పెద్ద మండలంగా ఉందని, అక్కడ 68 వేల జనాభాకు రెండు పీహెచ్సీలు ఉన్నవని, ఆ లెక్కన సగటున 34 వేల జనాభాకు ఒక పీహెచ్సీలు ఉన్నట్లని తెలిపారు. వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే చేస్తున్నామని, అవసరం ఉన్నచోట్ల మన జిల్లాలో పీహెచ్సీల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# పోలీసు అమర వీరుల వారోత్సవాలు విజయవంతం చేయండి - ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 21 నుండీ 31 వ తేదీ వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైన శ్రీ సత్య సాయి జిల్లా పోలీసుశాఖ ఎస్పీ వి రత్న ప్రతీ ఏటా పోలీసు అమరులను స్మరించుకుంటూ నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈ నెల 21 నుండీ 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. అమరులైన పోలీసులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేలా జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పర్యవేక్షణ విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యం. 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్పీఎఫ్ జవాన్లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. భారీ సంఖ్యలో చైనా సైనికులు



భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సీఆర్పీఎఫ్ జవాన్లపై విరుచుకుపడ్డారు. సంఖ్యా బలం తక్కువుగా ఉన్నప్పటికీ భారత్ జవాన్లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. దేశం కోసం అసువులు బాశారు. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమర వీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 21న అమరవీరుల సంస్మరణ దినం, స్మృతి పరేడ్, పోలీసు అమరులకు నివాళులు, శ్రద్ధాంజలి, అలాగే స్థానిక పోలీసు అమర వీరుల స్థూప వద్ద జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పాటు విధి నిర్వహణలో భాగంగా అల్లర్లు, అలజడుల్లో కీలక విధులు నిర్వర్తించి ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. ఈ నెల 22 నుండి 30 వరకు పోలీసు అమరుల గ్రామాల సందర్శన, అమరుల సేవలను వివరించడం, అలాగే పోలీసు పోలీసు అమరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించనున్నారు. వారు చదివిన పాఠశాలలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టుకునేలా సూచిండం, ఆ గ్రామంలో ఏదైనా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలివ్వడం, అమరుల ఫోటోలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం అనంతరం వారి సేవలను కొనియాడనున్నారు.

# మురుగునీరు బురద లేకుండా చర్యలు

**– అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో మేయర్ వసీం పర్యటన**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఎక్కడ మురుగునీటి బురద ఉండకుండా వేగంగా తొలగింపు చర్యలు చేపట్టాలని అనంతపురం నగరం మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నగరంలోని పలు కాలనీలో మురుగునీరు, బురద నిలబడి



ఉండడంతో ఆయా ప్రాంతాల్లో అధికారులు, కార్పొరేటర్లతో కలిసి మేయర్ పర్యటించారు. అనంతపురం నగరంలోని వడ్డే వారి కాలనీ, జనశక్తి నగర్, సోమనాథ్ నగర్, రజక నగర్, బాలాజీ కాలనీ, భవాని నగర్, వినాయక నగర్ లో మేయర్ పర్యటించారు. చిన్న డోజర్లతో మురుగు మట్టిని తొలగించే విధంగా అప్పటికప్పుడే చర్యలు తీసుకున్నారు. వినాయక నగర్ లో ఇళ్ల సమీపంలో నీరు నిలబడి ఉంటే ప్రత్యేక యంత్రంతో నీరు తొలగించే చర్యలు చేపట్టారు. గత ఐదు రోజులుగా తుఫాను, శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వెంటనే ఫాగింగ్ చర్యలు, శుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ అన్ని విభాగాల ఆఫీసర్లు, ఉద్యోగులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని మేయర్ సూచించారు. బాలాజీ కాలనీలో వీధులన్నీ మురుగునీటితో నిండిపోయాయని మేయర్ దృష్టికి ప్రజలు తీసుకొని రావడంతో వెంటనే డోజర్ ను ఏర్పాటు చేయించి మురుగు మట్టిని తీయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, శ్రీనివాసులు, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు చింతకుంట మధు, రామచంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.


## జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
**ఎన్. లక్ష్మీనారాయణ**
ఫోన్ నెంబర్ : 63011 07116

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,


# ఖాద్రీశుడి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం శనివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి దర్శనం ను భక్తులకు కల్పించారు. శనివారం కావడంతో కదిరి పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావ దంతో ఆలయ ఆవరణమంతా భక్తులతో కిటకిట లాడింది. స్వామి వారి ఇలవేల్పులు తలనీలాలు సమర్పించి మొక్కలు చేర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యూలైన్లని భక్తులతో నిండిపోయాయి. స్వామివారి నిత్య అన్నదాన సత్రం నందు భక్తులకు అన్నదానం సౌకర్యం ఆలయ అధికారులు కల్పించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, అధికా రులు ఇలాంటి అసౌక ర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. పలువురు భక్తులు స్వామివారి ధ్వజ స్తంభం ప్రమిదలు వెలిగించి మొక్కలు తెచ్చుకున్నారు.



## దళిత పేషంట్‌పై
# డాక్టర్ నిర్లక్ష్యం

**–చికిత్సకు వెళితే చిందులు తొక్కుతున్న ప్రభుత్వ వైద్యుడు**
**–వికటించిన వైద్యం బిరుదు భాగం ఇన్ఫెక్షన్**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేసింది కానీ కొంతమంది ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యంతో నిరుపేద రోగులకు శాపంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన భోగిపట్ల ప్రభుత్వ వైద్యుడు నిర్లక్ష్యం కారణంగా రోగికి ఇన్ఫెక్షన్ బారిన పడ్డ ఘటన మండల కేంద్రం మైన బత్తలపల్లి లో చోటుచేసుకుంది బాధితుడు తెలిపిన వివరాల మేరకు గత నెలలో జ్వరం నొప్పులు రావటంతో బత్తలపల్లిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి ఉదయం10:30 నిమిషాలకు వెళ్ళాడు 30 నిమిషాల తర్వాత డాక్టర్ గాగిరెడ్డి వచ్చాడు రోగులందరూ వైద్యుని వద్దకు వెళ్ళగా నాది డ్యూటీ కాదు మేడం తో చూపించుకోండి అంటూ నిర్లక్ష్యంగా వెళ్లిపోయాడు అక్కడ ఉన్న ఏఎన్ఎం సూదివేసి మాత్రలు ఇచ్చిది. ఆరు రోజులుగా పిరుదు భాగం అంతా ఇన్ఫెక్షన్ అయ్యి తీవ్రమైన నొప్పితో బాధపడుతూ శుక్రవారం ఆసుపత్రికి వెళ్ళగా సారు డ్యూటీలో లేదు రేపు రండి అని ఏఎన్ఎం వెనక్కు పంపారు. తరువాత శనివారం



ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం వికటించిన విషయాన్ని విలేకరులకు చెప్పి విలేకరులను ఆసుపత్రి వద్దకు తీసుకెళ్లి డాక్టర్ గంగిరెడ్డి వద్దకు బాధితుడు వెళ్లి జరిగిన విషయాన్ని వివరిస్తుండగా డాక్టర్ గంగిరెడ్డి బాధితులపై ఇష్టానుసారంగా మండిపడ్డాడు అని బాధితుడు వాపోయాడు. బాధితుడు రోజువారి బేల్దారి కూలి తాను పనికి పోకుంటే రోజు గడవదని ప్రభుత్వ డాక్టర్ ల నిర్లక్ష్యం వల్ల తనకు ఇన్ఫెక్షన్ ఎక్కువై నడవలేని స్థితికి వచ్చినట్లు బాధితుడు తెలిపాడు. పేద రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రవర్తించే వైద్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధితుడు తెలిపాడు.



## అఖిల భారత యువజన సమాఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత యువజన సమైక్య (ఎఐవైఎఫ్) 26వ మహాసభలు సందర్భంగా గుంతకల్లు పట్టణంలో 26జిల్లాల రాష్ట్రస్థాయి సామాజిక మాధ్యం సదస్సు ఈ నెల 24, 25 సిపిఐ కార్యాలయంలో 26జిల్లాల ఏఐవైఎఫ్ నాయకులతో నిర్వహించబడుతుంది. గుంతకల్లు పట్టణంలో స్థానిక బిటి పకీరప్ప భవనం నందు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కే వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఐ, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య సోషల్ మీడియా సామాజిక అవగాహన సదస్సు ఈ నెల 24, 25 తేదీన గుంతకల్ పట్టణం స్థానిక బీటీ పకిరప్ప భవనంలో నిర్వహించబడును. ఈ సమావేశానికి 26 జిల్లాల నాయకత్వం హాజరవుతున్నారు దీనికి పెద్ద ఎత్తున స్థానిక విద్యార్థులు యువకులు ఆహ్వానితులోని తెలుపుతూ నేటి యువత సోషల్ మీడియాలో ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారని అయితే దీనివల్ల యువత ఒకవైపు సంపాదనకు మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మరోవైపు దీనికి వ్యసనంగా మారి తమ విలువైన సమయాన్ని భవిష్యత్తుని చేతులారా చేజార్చుకుంటున్నారు. అనేక బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ ఆడుతూ తమ కుటుంబాలను రోడ్డుపైన పడివేస్తున్నారు సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఆన్లైన్ యాప్స్ వలన చాలామంది అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. బెట్టింగ్ యాప్స్ వలన లక్షల మంది



యువత క్రికెట్ రమ్మీ ఇతర ఆటలకు బెట్టింగ్లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలు పాల్పడుతున్నారు. లివింగ్ యాప్ పేరుతో యువతను ప్రధానంగా ఆకర్షించి వీడియోకాలలో రికార్డ్ చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు ఘరానా మోసగాళ్లు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ఈ నెల జరగబోయే 24 25 వర్క్ షాప్ ఉపయోగపడుతుందని దీనికి విద్యార్థులు యువకులు విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శిరామాంజనేయులు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి నాయకులు పుల్లయ్య ప్రసాద్గారు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు నందు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సి మోర్చా సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం





**- 18 కోట్ల సభ్యత్వంతో అగ్రగామి బీజేపీ సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ యస్సి మోర్చా సత్యసాయి జిల్లా సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా యస్సి మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య, అలాగే యస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరయ్యారు

ఈ సందర్బంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సభ్యత్వం చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. బిజెపి 18 కోట్ల సభ్యత్వం తో దేశంలోనే అతిపెద్ద పార్టీ అని అన్నారు. అలాగే దేశ అభివృద్ధికి మోడీ గారి ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధి కొరకు చంద్రబాబు నాయుడు మరీ ముఖ్యంగా ధర్మవరం అభివృద్ధికి మన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చేస్తామని పేర్కొన్న మంత్రి సత్తి కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, సాకే.ఓబిలేసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,చంద్ర,గిర్రాజు నగేష్, డోలా రాజారెడ్డి,కొండమీద రాయుడు, తాడిమర్రి బిజెపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, డి.చర్లోపల్లి నారాయణ స్వామి, భక్తవస్థలం, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు అనుబంధ సంఘాల
## నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలో ఆంజ నేయస్వామి గుడి ఆవరణంలో సిఐటియు అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం రవి అధ్యక్షత జరిగింది. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేశ్ ఆధ్వర్యంలో రొద్దం మండలంలో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారం కోసం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్ రంజిత్ కుమార్, కో కన్వీనర్ రవి 7మందిని సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయి. కార్మికుల సమస్యలపై పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాలని నూతన కమిటీకి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు అరుణ, అనిత, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు రామంజి, తిప్పన్న, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్యామల, టెంపో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

### వాహనదారులకు,
## ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించను

**- యస్ఐ రమేష్ బాబు**

**పశువుల యజమానులకు సూచన**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పశువుల బెడద ఎక్కువ ఉంది అని, వారపు సంతలో మహిళలను తోసేస్తు, వ్యాపారస్థుల కాయగూరలు తినేస్తు నానా హంగమ చేస్తున్న ఈ పశువులు ఇప్పుడు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఇలాంటి వాటిని ఉపేక్షించనని ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధులలో, రోడ్ల పై అడ్డదిడ్డంగ తిరుగుతున్నాయి. ఈ సమస్యను గత కొన్ని రోజులుగా గమనిస్తు పశువుల యజమానులకు ఈ విషయం తెలిపారు. అయిన అటు యజమానూలు రాకపోగ, కొత్తపల్లి క్రాస్, ఎన్టీఆర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్ ఇలా ప్రతి ప్రధాన వీధులలో పశువులు నిలబడి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుండడం ప్రత్యక్షంగ చూసి, పశువుల యజమానులకు చివరి హెచ్చరిక జారీచేశారు. రెండు రోజులలో ఎవరి పశువులు వారు తీసుకెళ్ళి తమ పొలాల్లో తమ ఇంటి పరిశరాలలో పెంచుకోవాలని, లేనిచో బజార్లలో తిరిగే ప్రతి ఆవును పట్టుకునీ గోశాలకు తరలిస్తామని పాత్రికేయుల ద్వారా హెచ్చరికలు జారీచేశారు.

## వ్యాపారులు బిల్లులు ఇవ్వటంలేదని సిటీఓకు వినతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని సేల్ టాక్స్ ఆఫీస్ లోని సిటీఓకు దళితసంఘాల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం దళిత సంఘాల నాయకులు మహేంద్ర, భీమలింగ, కోరి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని వ్యాపారస్తులు అందరు వినియోగదారుడు కొన్నందుకు గాను సమగ్రమైన బిల్లులు ఇవ్వటం లేదని దీనివలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చు ఆదాయ గండిపడుతుందని అలాగే దేశాభివృద్ధి కుంటుపడటానికి అవకాశం ఏర్పడుతుందని కావున జిఎసఎటి, ఎన్ఓఎన్, జిఎస్టి వ్యాపారస్తులు తమ తమ దుకాణం ముందర వారు ఏ తరగతికి చెందినవారో వ్యాపారస్తులు జిఎస్టి నెంబర్ బోర్డులు ఏర్పాటు చేయడం లేదని అందువలన వినియోగదారుని కష్టర్జితం నష్టపోవడమే కాకుండా దేశాభివృద్ధిలో పాలుపంచుకోలేక పోతున్నాడు. కావున ఇప్పటికైనా వ్యాపారస్తులందరికి వార్త పత్రికల ద్వారా ప్రకటన ఇవ్వాలని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ప్రతిఒక్క వ్యాపారస్తుడు పాటించేలా చర్యలు తీసుకోవాలని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు ఎం మహేంద్ర, ప్రధానకార్యదర్శి కోరి. చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై. భీమలింగ, పట్టణ అధ్యక్షులు. సంపత్, నరసన్న, రామచంద్ర, మల్లికార్జున, టీ. శ్రీనివాసులు, కొమ్ము. రామాంజి, క్రిష్టప్ప, ఏసన్న, బి. శ్రీనివాసులు, మర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో శనివారం పుట్టపర్తి ,మున్సిపల్ గెస్ట్ హౌస్, య నవలపల్లి ఉన్నత పాఠశాల, గణేష్ సర్కిల్ , ప్రాంతంలో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. పొగాకు పదార్థాల వాడకం నిషేధం మీద కార్యక్రమ జిల్లా పొగాకు నియంత్రణా అధికారులు ,విద్యా శాఖ ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ఇన్ఫోర్స్మెంట్ డ్రైవ్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ అధికారి నివేదిత మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయల చుట్టూ ప్రక్కల, పొగాకు సంబంధించిన దుకాణాలను, కార్యాలయ ఆవరణలో బీడీలు ,సిగరెట్లు గుట్కా, పాన్ పరాగ్,కైని ,జర్దా, మొదలగు పదార్థాలను నిషేధించడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన గోడ పత్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు.
పొగాకు ఉత్పత్తుల చట్టం-కోప్తా యాక్ట్ -2003 ప్రకారం,బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు సిగరెట్, పొగాకు ఉత్పత్తులు, అమ్మ రాదని, విద్యాసంస్థలకు 100 గజాల లోపు, పొగాకును నిషేధించడం జరిగిందనీ , అతిక్రమించిన వారు శిక్షర్హుల న్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ,పొగాకు పదార్థాలు అమ్ముతున్న 6 గురు షాప్స్ యజమానులు కు చలానా విధించినట్లు తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పొగాకు పదార్థాలు సిగరెట్ గుట్కా బీడీలు గురించి వాటిని వినియోగించడం ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలు గురించి తెలియజేశారు.
హిందూపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి టిసిసి కౌన్సిలింగ్ సెంటర్స్ గురించి ,వాటిని ఎలా ఉపయోగించుకోవాలి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ సామజిక కార్యకర్త త్రిలోకనాథ్, డాక్టర్ జ్యోత్స్న , డాక్టర్ మునిచంద్రిక, స్కూల్ హెడ్మాస్టర్ పి .సుధాకర్, కానిస్టేబుల్ నాగేంద్ర, పి హెచ్ ఎన్ లలిత కుమారి, ఎంపీ హెచ్ ఎస్ రమణ, సూర్యశేకర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ , ఏఎన్ఎం,ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి గుంతలు పూడ్చండి సారూ..

**అమడగూరు, మేజర్ న్యూస్ :** అమడగూరు, ఓడి చె రువు, కదిరి పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారి గుం డా ప్రయాణించా లంటే వాహనదా రులు, ద్విచక్ర వాహనదారులు మడుగు, గుంతలు ఏర్పడడంతో మండల వాసులు చుక్కల చూస్తున్నారు. ఈ రోడ్డు గుండా వాహన దారులు, ఇటు ద్వి చక్ర వాహనదారులు ప్రాణాలు అర చేతులో పెట్టుకొని ప్రయాణిం చాల్సిన పరిస్థితి నెలకొంది.ఆమడగూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గాజులపల్లి వద్ద చిన్నపాటి వర్షానికే ఆ రహదారి గూండా నీళ్లు నిల్వ ఉండి ఓ మడుగలా తయారు కావడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారు. ఈ గుంతలలో వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుం దోనని భయం భయం గా కాలం గడుపుతు న్నారు. ఈ రహదారి లో వారానికి ఒకసారి ప్రమా దాల బారినపడి తీవ్ర గాయాలతో పాటు,



మృత్యువాత కూడా సంభవిస్తు న్నాయి. ఇంత జరుగు తున్న ఆర్ అండ్ బి అధికా రులు ఈ రహదారి పై కన్నెత్తి కూడా చూడక పోవడం గమనార్హం. ఈ రహ దారి గుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్తూ ఉంటా యి. అయితే వందలాది వాహనాలు అరచే తులో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం సాగి స్తున్నారు. ఇక రాత్రి పూటైతే ఈ గుంతలు మర్దన ప్రయాణం చేయాలంటే ప్రయాణి కులు భయం గుప్పిట్లో వాహనాలు నడుపు తూ తమ గమ్యస్థానానికి చేరవేయ టానికి అష్ట కష్టాల పడుతున్నా రన్నారు. వాహనదా రులు, ఆటోదారులు, ద్విచక్ర వాహనదారు లు తమ బాధను వెళ్లగక్కారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల మైన రహదారిని మరమ్మ తులు చేపట్టి ప్రాణాలు కాపాడాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## 23న ప్రత్యేక మెడికల్ క్యాంప్

**- వినికిడి సమస్య గల వారికి ప్రత్యేక మెడికల్ క్యాంపు**

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో వినికిడి సమస్యలతో బాధ పడుచున్న 0-19 సం.ల వయసువున్న వారికి ఈనెల 23.10.2024 తేదిన ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతున్నదని ఒక ప్రకటనలో తెలియ చేశారు.
వినికిడి సమస్య లేని భారత దేశం కొరకు , వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్ కొరకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా - దీన్ దయాల్ శ్రవణా ఫౌండేషన్ %డ% జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ చెవుడు నిర్మూలన నియంత్రణ కార్యక్రమం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వినికిడి మిషన్లు కొరకు నమోదు కార్యక్రమంలో భాగంగా, వినికిడి సమస్య తో బాధ పడుతున్న వారికి జిల్లా త్వరిత చికిత్స కేంద్రం-ఓపి నంబరు:99, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు 23.10.2024 తేదిన క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. కావున జిల్లాలో ఉన్న 0-19 సం.ల వయసువున్న వినికిడి సమస్యతో బాధపడుతున్న వారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, చెవి డాక్టర్ పరీక్షించి రాసి ఇచ్చిన ఓపి చీటీ, ఆడియాలజిస్ట్ రిపోర్టు)ఈ వివరములు గల డాక్యుమెంట్స్ అన్నియు తీసుకొని రావలెను.
పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిదిలో ఎవరైనా ఈ సమస్యతో బాధపడుచున్నచో వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్పీలు ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు చెముడు వ్యాధిగ్రస్తులకు తెలియజేసి ఈ క్యాంపునకు పంపించవలయునని ఆదేశించారు. ఈ అవకాశమును అనంతపురం జిల్లాలోని ప్రజలు వినియోగించు కోవలయునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియచేశారు .

## గూటి బైలులో రీ సర్వే గ్రామసభ

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని గూటి బైలు గ్రామం లో శనివా రం తాసిల్దార్ నరేంద్ర కుమార్ అధ్యక్షతన రీ సర్వే గ్రామసభను నిర్వహించారు.



గతంలో గ్రామంలో రైతులకు సంబంధించిన భూములు సర్వే జరిగినప్పుడు సమస్యలు పరిష్కారానికి ఈ గ్రామసభను నిర్వహించినట్లు తాసిల్దార్ తెలిపారు. భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని గ్రామసభలో తాసిల్దార్ రైతులతో తెలిపారు. ఈ సందర్భంగా ని తమ సమస్యలపై రైతులు తాసిల్దార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, వీఆర్వో గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదవకాశాన్ని హిందూపురం డిపో పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. హిందూపురం డిపో పరిధిలోని బస్సులు ,రవాణా సౌకర్యం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. డయల్ చేయవలసిన ఫోన్ నెంబర్ 9959225 858

## ఆర్టీసీ బస్సు పాస్ కౌంటర్‌లోనే ఆధార్ వెరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ లోనే విద్యార్థులకు బస్సు పాస్ కౌంటర్లలోనే ఆధార్ వెరిఫికేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని రీజినల్ మేనేజర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు



మాట్లాడుతూ విద్యార్థులు నియోజకవర్గ కేంద్రాలలో బస్సు పాస్ కట్టించుకునే సిబ్బంది నిర్ణీత వేళల్లో ఉండకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని,బస్సు పాస్ కౌంటర్ సిబ్బంది సమయానికి వచ్చి విద్యార్థులకు అంటంకం కలగకుండా చూడాలని కోరారు. కొత్తగా బస్ పాస్ చేసుకోవాలంటే కొత్తగా అమలోకి వచ్చిన ఆధార్ వెరిఫికేషన్ చేయించుకోవాలంటే జిల్లాలోని చాలా నియోజకవర్గ కేంద్రాలలో బస్సు పాస్ కౌంటర్ ఒక చోట ఆధార్ వెరిఫికేషన్ సెంటర్ మరొకచోట ఉండడం జరుగుతోందని, సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్లు లో ఉండడం వల్ల విద్యార్థులు అక్కడికి వెళ్లి ఆధార్ వెరిఫికేషన్ చేయించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్ పాస్ కౌంటర్ దగ్గరే ఆధార్ వెరిఫికేషన్ కూడా ఏర్పాటు చేయాలని రీజినల్ మేనేజర్ ను ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర నాయకులు జాన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 20న ఆర్ఈఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీన నగరంలోని ఆదిమూర్తినగర్ ఉపాధ్యాయ భవనంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తున్నట్లు ఆర్ఈఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండీ నాగభూషణం తెలిపారు. జిల్లా కమిటీతోపాటు తాలుకా అధ్యక్షులను, రాయలసీమ అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగులందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఫెడరేషన్ ఉద్యోగుల హక్కుల కోసం పని చేస్తుందని పేర్కొన్నారు.



## వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన దాసరికేశమ్మ గోవిందు కుమార్తె ముని లక్ష్మీ వివాహనికి అందజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10 వేల ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల



వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ, సంతోషాలతో గడపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఓబుళపతి, నారాయణస్వామి, దండు రాము,మల్లేష్ ,వెంకటేష్ ,గోవిందు, నాగరాజు మరియు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గుర్రం రమేష్‌కు ఆర్థిక సహాయం

**- పరామర్శించి నగదు అందజేసిన పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరానికి చెందిన, పద్మశాలి కులస్తులు గుర్రం రమేష్ (36) బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ కావడంతో కాలు, చేయి చచ్చుబడినవి. వారి కుటుంబం పేదరికంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు చూస్తున్న విషయం తెలుసుకొని పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు రూ. 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తక్షణమే వైద్య సేవలను అందించేందుకు కుటుంబసభ్యులు దోహదపడాలని కోరారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఏ సహాయం కోసం అయిన కూటమి ప్రభుత్వం సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జానపటి సత్యనారాయణ రూ. 500, దేవరకొండ నరసింహులు రూ. 500 అందజేశారు. అందరు ఆ కుటుంబానికి చేతనైన సాయం అందించాలని ఆకాంక్షించారు. వీరితో పాటు చంద్రన్న టైలర్ యూనియన్ నగర అధ్యక్షుడు ముత్యాలు పరామర్శించారు.



# ఘనంగా 'సద్వాణి',త్రిభాషా వాణి' పుస్తకావిష్కరణ..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంత సంస్కృత ఉపాధ్యాయులు సుపరిచితులు అధ్యాపకులు,అనేక ధార్మిక సంస్థలలో వ్యాఖ్యాత అయిన డాక్టర్.పి.పి.వి.డి.నాగ త్రిశూల పాణి ప్రథమ సంవత్సరిక సమారాధనను పురస్కరించుకొని శనివారం సాయంత్రం స్థానిక అనంతపురం లోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా'త్రిభాషా వాణి'సంస్మరణ సంచికను, ప్రామాణికులైన ప్రాచీనుల బోధనలను కొన్నింటిని తనవైన విశ్లేషణ చాతుర్యముతో ధ్రువీకరించి కొన్ని వైయక్తిక సామాజిక నైతిక సూత్రాలను 'సద్వాణి' వ్యాస సంపుట పుస్తకాలను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్ ఆర్ కృష్ణ మూర్తి, ఆచార్య శలాక రఘునాథ శర్మ స్థానిక అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా చేసినవారు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఓరియంటల్ కళాశాల కరస్పాండెంట్ గా ఉన్న దోర్బల ప్రభాకర్ శర్మ ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల కార్యదర్శిడాక్టర్ కే నిర్మలమ్మ, కళాశాల అధ్యక్షులు పి వి రమణారెడ్డి పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పుస్తకానికి'సద్వాణి' అని పేరు పెట్టడంలోనే రచయిత దృక్పథం ఏమిటో ఇట్టే తెలుస్తుందన్నారు. 'సద్వాణి' అంటేనే మంచి మాట అన్నారు. ఈ పుస్తకాన్ని త్రిశూలపాణి మరణానంతరం వారి కుమార్తెలు ముద్రణ రూపంలో తీసుకొని రావటం చాలా సంతోషదాయకమన్నారు.పాణి కి సంస్కృతంలో అపారమైన పాండిత్యం శాస్త్రాలలో చక్కటి అవగాహన ఉపన్యాస ధోరణి మనోమోహకము వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నాగమాత వృత్తాంతం,గుణ సంపద,అకామ క్రోధలోభములు, క్షమాగుణ వైశిష్ట్యము, కష్టసుఖాలలో సమత్వం, పంచభూతాలే గురువులు,కాల మహిమ, అహంకారము, కాశీఖండం అయ:ప్పిండం ఒకటేమిటి ఒక్కొక్క వ్యాసం ఒక్కొక్క కళాఖండం అన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రఫుల్ల కాశీ విశ్వనాథ శర్మ డా. ఆశావాది సుధామ వంశీ డా. నగరూరు రసూల్ సుధాకర్ శారద శ్రీధర్ మూర్తి, డా. శ్యామ సుందర శాస్త్రి, లక్కవరం సుధాకర్, వివేకానంద యోగా కేంద్రం అధ్యక్షుడు ఎం రాజశేఖర్ రెడ్డి, దివాకర్, కుటుంబ సభ్యులు సుశ్రుత శ్రీవల్లి సుష మ, కావ్య శ్రీ,తదితరులు పాల్గొన్నారు.



## పరిగిలో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

పరిగి మేజర్ న్యూస్ :వాల్మీకుల ఆరాధ్య దైవం రామాయణం సృష్టికర్త శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం పరిగి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో పరిగి మండల కేంద్రంలోని వాల్మీకి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయ సామాజిక ఆరాధ్య దైవం శ్రీ వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని మానవాళికి జీవన విధానాలను సామాజిక కట్టుబాట్లను రామాయణం ద్వారా వివరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈశ్వరప్ప, కిష్టప్ప, నీరుగంటి కుమార్, నరసింహులు, సురేష్, శ్రీరాములు, జయప్ప, అనంత, పూల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఉపకారాగారాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న సౌకర్యాలు, ఉచిత న్యాయ సహాయం, నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎంతమంది నిందితులు ఉన్నారు,ఏ ఏ కేసుల్లో ఉన్నారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, జైలు లో ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు రికార్డులను పరిశీలించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబానికి దూరంగా ఉండాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా కుటుంబ మర్యాద కూడా ఉండద న్నారు. జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తన మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి అంజినాయక్, న్యాయవాదులు గోపాలకృష్ణ, నవేరా, అంజనమ్మ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు లోక్ అదాలత్‌తోనే సత్వర న్యాయం

### - అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా బాధితుల నుండి సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ విధంగా పలు కేసులకు సంబంధించి ఇరు వర్గాలతో చర్చించి కేసుల పరిష్కారం కోసం సూచనలు చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను సంబంధిత అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా లోక్ అదాలత్ కు వచ్చే అధికారులు ఆ కేసుకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు సుదర్శన్, సిద్ధూ, నాగరాజు రెడ్డి, సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహర్షి వాల్మీకి జయంత్యోత్సవాలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో మహర్షి వాల్మీకి జయంతోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీకంఠాపురం లో శనివారం నాడు, మహర్షి వాల్మీకి దేవాలయం నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి నూతన విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించి మహిళలు పెద్ద సంఖ్యలో జ్యోతులను మోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళహారతితో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ విగ్రహ దాత బి కే గీత లక్ష్మి, కౌన్సిలర్ డిఇ రమేష్, కౌన్సిలర్ మంజుల, ఆకుల సూరి, ఎన్.బి.కె రాజు, శివశంకర్ , టిడిపి నాయకులు ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, వెంకటేష్, తిమ్మయ్య, వాల్మీకి సంఘం నాయకులు, బి లింగప్ప, బీసీ లింగేష్, యన్ ఎ సతీష్, రవితేజ, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



# జనసేన సీనియర్ నాయకుడు పత్తి చలపతి వైకుంఠ సమారాధన..

### - అంజలి ఘటిస్తూ నివాళులర్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : జనసేన పార్టీ రాయలసీమ సీనియర్ నాయకులు పత్తి చలపతి వైకుంఠ సమారాధనలో భాగంగా పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పత్తి చలపతి స్వగృహానికి వెళ్లి అంజలి ఘటిస్తూ ఘన నివాళులు అర్పించారు. అనంతపురంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన సంతాప సభలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పత్తి చలపతి చిత్రపటానికి నివాళులర్పించారు. పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ను, ఆయన కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. పరామర్శించారు. టిడిపి జనసేన బిజెపిలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై పత్తి చలపతితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆయన ప్రజారాజ్యం పార్టీ, జనసేన పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. విద్య వేతగా పత్తి చలపతి ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్య దానం చేసి జీవితాలను ప్రసాదించారని పూర్వ విద్యార్థులు మననం చేసుకున్నారు. పత్తి చలపతి లేని లోటు ఎవరు తీర్చలేనిదని ఆయన ఆత్మీయులు, సన్నిహితులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కంటతడి పెట్టారు. పత్తి చలపతి కుమారులు పత్తి చంద్రశేఖర్, పత్తి అమర్నాథ్ లను పరామర్శించారు.

## నేడు పల్లె పండుగ వారోత్సవాలు

### - హాజరుకానున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తలుపుల,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ వారోత్సవా లను నిర్వహిస్తోంది. అందులో భాగంగా నేడు మండలంలోని గరిక పల్లి గ్రామంలో నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరుకానున్నట్లు ఎంపీడీవో రామా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగానే సీసీ రోడ్డు నిర్మాణానికి, ఇతర అభివృద్ధి పనులకుఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పి.సడ్లపల్లిలో పల్లె పండుగ కార్యక్రమం..

**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో పల్లెలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని, మన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పలు సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలుకుతున్నారని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మండలం పి.సడ్లపల్లి గ్రామంలో శనివారం తెలుగుదేశం నాయకులు పి.అశ్వర్థ నారాయణ, మాజీ సర్పంచ్ కోటిపన్న, మారుతీ ప్రసాద్ర,వీంద్ర కుమార్, శివానంద్ అధ్యక్షతన పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం లో కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దన్నారు.గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటు ప్రజా సంక్షేమం అటు ప్రజాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి




సారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఈ ఓ ఆర్ డి ఆనంద్, ఏపీవో మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ అశ్వర్థ నారాయణ, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, టీ. సీనప్ప, ఇబ్బు సాబ్, బాబావాలి,మూర్తి, జెకె ప్రభాకర్, తిలక్ నగర్ కే.నాగభూషణ, అంగడి అశ్వర్థప్ప , దాదు, నరసింహప్ప,టిడిపి నాయకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని స్థానిక నాయకులు లేపాక్షి మండలం మానేపల్లి గ్రామవాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈడిగ ఆదిమూర్తి మంత్రి సత్య కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పార్టీ పదవుల పొంది కాంగ్రెస్ పార్టీ పెద్దలు రఘువీరారెడ్డి నుండి జైపాల్ రెడ్డి మాజీ ముఖ్య మంత్రులు రోశయ్య, నేదురుపల్లి జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డిదివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రెడ్డిలతో ఆదిమూర్తికి మంచి స్నేహానుబంధం ఉండేది.కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజాభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తూ మంచి రాజకీయ సౌమ్యుడిగా గుర్తింపు పొందాడు. అయితే రాష్ట్రం విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చెందడంతో ఆయన కూడా రాజకీయాలకు కాస్త దూరంగా ఉన్నారు. అయితే కేంద్రంలో మూడుసార్లు ప్రధానమంత్రి పదవి అధిరోహించిన నరేంద్ర మోడీ సిద్ధాంతాలు, బిజెపి యొక్క గుణగణాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరారు.శనివారం




బిజెపికి చెందిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి సత్య కుమార్ ఆదిమూర్తికి బిజెపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.బిజెపి సిద్ధాంతాలకు అనుగుణంగా బిజెపి నాయకుల ఆశయ సాధన కోసం పార్టీ బలోపేతం తో పాటు ప్రజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆదిమూర్తి తెలిపారు.

# ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాల్సిన అంశాలపై అవగాహన

**కదిరి, మేజర్ న్యూస్:** ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు కదిరి డివిజన్ లోని మండలాల లో వ్యవసాయ శాఖ డివిజన్ ఉప సహాయ సంచాలకులు సత్యనారాయణ మండలాల్లో పర్యటించి వేరుశనగ పంటలో ఉత్తమ పంట యాజమాన్య పద్ధతులు పాటించిన 26 మంది రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. నల్లమాడ మండలం ఎర్రవంక పల్లి, ఓబుల దేవర చెరువు మండలం ఇనగలూరు, అమడగూరు మండలం చెర్లోపల్లి, ముదిగుబ్బ మండల వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం పరిధిలో సానేవారిపల్లి, తలుపుల మండలం గొల్లపల్లి తండా వేరుశనగ సాగు చేసిన రైతుల పంటలు పరిశీలించినట్లు తెలిపారు. ఎఫ్ పి ఓ వారితో ఒప్పందం మేరకు 26 మందికి వేరుశనగ విత్తన నమూనా వారి పొలాల వద్దకు వెళ్లి రైతుల సమక్షంలో సేకరించినట్లు తెలిపారు. ఈ నమూనాలో పురుగు మందులు, రసాయనిక ఎరువులు, అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నా యో తెలుసుకోవడానికి పరీక్షలు కోసం



బెంగళూరులోని ల్యాబ్ కు పంపించేందుకు సంబంధిత పత్రాలు జతపరిచి రిజిస్టర్ ద్వారా పార్సిల్ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పిఓ మేనేజర్ ఈశ్వరయ్య ,భాస్కర్ రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్ సుమతి కే లక్ష్మినరసింహులు, ఆడిటర్ వెంకటేష్, కృష్ణవేణి, రెడ్డప్ప, అపర్ణ, నాగరాజు, బేబీ రైతులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ గ్రామాభివృద్ధికి ప్రగతి బాట – ఎంపీడీఓ సరస్వతి

హిందూపురం మేజర్ న్యూస్:రూరల్ మండల పరిధిలోని తూముకుంట గ్రామ పంచాయతీ నందు శనివారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీవో సరస్వతి, తూముకుంట గ్రామ సర్పంచ్ రత్నమ్మ, చిన్న వీరప్ప , టీడీపీనాయకులు వేణుగోపాల్ , మూర్తి, టీజీ నాగరాజు ,ముద్దు కృష్ణ , ఎల్ ఎస్ సీనా జనసేన నాయకులు సతీష్ , బీజేపీ రవిశంకర్ , కుటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు ,సచివాలాయ సిబ్బంది , ఉపాధి హామీ పథకము సిబ్బంధి, గ్రామప్రజలు హాజరయ్యారు.



## తహశీల్దార్ కరుణాకర్‌కు శుభాకాంక్షలు – గుండుమల కిష్టప్ప

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కరుణాకర్‌ను గుండుమల కిష్టప్ప శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కిష్టప్ప ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమా శంకర్, తిమ్మరాజు, వడ్డే రఘురాం, మారుతి రెడ్డి, ఎల్లోటి బద్రి, పాల్గొన్నారు.



## కోర్టు పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛత చేపట్టాం : జూనియర్ సివిల్ జడ్జి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కోర్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛత సేవాకార్యక్రమం చేపట్టినట్లు పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కే .రాకేష్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి కోర్టు పరిసరాలను సిబ్బందితో కలసి శుభ్రం చేసారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రతి నెల మూడవ శనివారం కోర్టు పరిసరాల శుభ్రత కోసం స్వచ్ఛత సేవాకార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలను జారీచేసిందన్నారు . యిందులో



భాగంగా కోర్టు పరిసరాలతో పాటు కార్యాల యపు ఆవరణను శుభ్రం చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానంగా స్వచ్ఛత కార్యక్రమం ప్రతి ఒక్కరు పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరసమాజానికి దోహదం కలుగుతుందని జడ్జి అభిలషించారు .యీ సిబ్బంది తో కలసి కోర్టు పరిసరాల్లోని చెత్తను ఆయన పరబోసారు.యీ కార్యక్రమం లో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వింత రోగంతో ఆవు దూడ మృతి..

మడకశిర, మేజర్ న్యూస్: వింత రోగంతో ఆవు దూడ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బి. రాయపురం గ్రామంలో చోటుచేసుకుంది. పాడి రైతు రాజగోపాల్ తెలిపిన సమాచారం మేరకు శనివారం ఉదయం వింత రోగంతో ఆవు దూడ ఉన్నట్టుంది కిందికి పడిపోయి మృతి చెందిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆవు దూడ మృతితో సుమారు 20వేల రూపాయల నష్టం వాటిల్లిందని రైతు రాజగోపాల్ తెలిపారు.



## ఎలక్ట్రీషియన్ రియాజ్ మరణం బాధాకరం : సర్పంచ్ – అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం కేంద్రంలోని బుక్కపట్నం గ్రామ పంచాయతి యందు కాంట్రాక్టు పద్దతి లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న రియాజ్ కొద్ది రోజుల కిందట ప్రమాద శాత్తు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద కిందకి పడి బెంగళూరు నందు చికత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించినందున శనివారం



దహన సంస్కారము ల నిమిత్తం రు 15000/- లు గ్రామ పంచాయతీ నిధులు నుండి రియాజ్ భార్య కు సర్పంచ్ జి. నాగలక్ష్మి కత్తె రాజు చేతుల మీదుగా అందజేయడంజరిగింది. పంచాయతీ కార్యదర్శి ఎస్ సాధిక్ అలీ , బిల్ కలెక్టర్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ కుమార్, ఆదినారాయణ మరియ పంచాయతీ సిబ్బంది కలిసి రియాజ్ మృతికి సానుభూతి తెలియజేశారు

## పిడిఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలకు తరలిరండి

అనంతపురం రూరల్ వెదర్ న్యూస్: ఈనెల 24న హైదరాబాదులో, నవంబర్ 5న విజయవాడలో జరుగు పిడిఎస్‌యు అర్ధ శతాబ్దోత్సవ సభలు జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యూ) అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జి వీరేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఆర్ట్స కళాశాల ఆవరణంలో పిడిఎస్‌యు అర్థ శతాబ్ద ఉత్సవాల పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమాన విద్య, సమాన అవకాశాలు రావాలని ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాద శక్తుల చేతిలో జార్జి రెడ్డి హత్యకు గురయ్యారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ 50 సంవత్సరాలుగా పి డి ఎస్ యు విద్యార్థుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిందని కొనియాడారు. రాష్ట్రంలో అనేక సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జూనియర్ కళాశాలలో సరైన సదుపాయాలు లేక లెక్చరర్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.విద్యా వ్యవస్థ సమూల మార్పుల కోసం పి డి ఎస్ యు అలుపెరుగని పోరాటాలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు కోశాధికారి బండారు శంకర్ , జిల్లా కమిటీ సభ్యులు ఉదయ బాబు , మిగిలిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పలు సమస్యలపై వినతి పత్రం

**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు గా గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్లు,అసోసియేషన్ ద్వారా జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజు నాయుడు ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శిలుగా విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ 6 అసోసియేషన్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పిస్తూ, వారి సమస్యలను డిమాండ్లను వినతి పత్రం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ 6 పంచాయతీ సెక్రెటరీ డిమాండ్లను తెలియజేస్తూ జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్ల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగిని సీనియార్టీ జాబితా తయారుచేసి విడుదల వారు చేయమని కోరడమైనది. అలాగే జిల్లాలో కొంతమంది ఉద్యోగుల ప్రవేశం పెండింగ్ ఉన్న విషయాన్ని తెలియజేసి వెంటనే ప్రొఫెషన్ పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు లేక ఖాళీ ఉన్న చోట పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 వారికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించాలని అర్వత కలిగి ఉన్న



అందరిని పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6లకు పదోన్నతి కల్పించాలని కోరడమైనది. ఇందుకు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ఉద్యోగులకు సానుకూలంగా స్పందించి వారి విజ్ఞప్తి మేరకు తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వానికి మీ సమస్యలను తెలియజేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమేష్, సాగర్, అహ్మద్ ఓంప్రకాష్, ఇషానుల్లా శ్రీకాంత్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ కార్యదర్శి రాముకు ఘన సన్మానం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కోనుప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రాము గుత్తి మండలం కొంగనపల్లి గ్రామపంచాయతీ నకు బదిలీపై వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారము సర్పంచ్ రామలక్ష్మమ్మ శాలువ, పూలమాలతోను ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి రాము స్థానంలో వై.టి చెరువు (ఎర్ర తిమ్మనాయుని చెరువు) గ్రామ పంచాయతీ నుండి ప్రమీల త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సర్పంచ్ రామలక్ష్మమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామాంజనేయులుతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వారం రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా పంటలు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవా లని మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బాసినేని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఎడతెరిపిలేని వర్షాల వలన కోతకు వచ్చిన వేరుశనగ పంట పొలాలలోని దెబ్బతినిందని, మొల కలు వస్తున్నాయని, కోత కోసి నిల్వ ఉంచుకున్న పంట వానల వలన నాణ్యత కోల్పోయిందని, కల్లాలలో నిల్వ ఉంచిన వేరుశెనగ కట్టి తడసి పశువుల మేత కు పనికిరాకుండా పోయిందన్నారు. వీటి తోపాటు టమోటా తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నా యన్నారు. అకాల వర్షాల కారణంగా పంట కోల్పోయిన రైతులను క్షేత్రస్థాయి లో గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిస్సార్ అహ్మద్, అనిల్ కుమార్, నాగరాజు గోపాల్ నాయక్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి



కూడేరు, మెజర్ న్యూస్ : కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి అని కూడేరు మండల టిడిపి నాయకులు మరియు కూడేరు సర్పంచ్ లలితమ్మ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవును శనివారం వారి స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, లింగమయ్య, ఓంకార్, చిన్న ఈశ్వరయ్య, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని మహేశ్వరి ఆంగ్ల మాధ్యమం పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### – అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని మహేశ్వరి ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ధనార్జనే ధ్యేయంగా పాఠశాలను నిర్వహిస్తుంటే, మండల విద్యాశాఖ అధికారి కనీస పర్యవేక్షణ చేయడం లేదని, కనీసం జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు తమ వంతు బాధ్యతగా సత్వర విచారణ జరిపి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు హరున్ రషీద్ డిమాండ్ చేశారు. శనివారం మహేశ్వరి ప్రైవేట్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల వనరుల కేంద్రం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని ఎంఈఓ 2 రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పాఠశాల భవనాన్ని ఒక మురికి కాలువపై ఐదు అంతస్తులు నిర్మించడం తో విద్యార్థుల్లో అభద్రతాభావం నెలకొందన్నారు. కనీసం క్రీడా మైదానం లేకుండా పాఠశాల నిర్వాహనకు అనుమతులు ఎలా ఇస్తారని నిలదీశారు . పాఠశాల పక్కనే ప్రధాన కాలువలో మురుగు ఏరులై పారుతోందని, దీంతో విద్యార్థులకు విష జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉందని వాపోయారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల



తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విద్యార్హత లేని వారితో విద్యాబోధన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. విద్యా హక్కు చట్టం నిబంధనలు పాటించడం లేద ని ఎన్నోసార్లు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఆయన తనకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని మహేశ్వరి ఆంగ్ల మాధ్యమ పాఠశాల పై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి కరుణాకర్, సహాయ కార్యదర్శి సిద్ధార్థ పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్ తనిఖీ

గోరంట్ల, మేజర్ న్యూస్ : పెనుగొండ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ పట్టణంలోని బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మికంగా పనిఖీచేశారు. హైకోర్టు ఆదేశాలు మేరకు న్యాయ సేవా సమితితో కలసి పెనుకొండ, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, పెనుకొండ, మరియు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, గోరంట్ల బాలికల హాస్టల్ లను ఆకస్మతిక తనిఖీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ పిల్లల హాస్టల్ యందు ఉన్న వంటగదులను, వసతి గదులను, బాత్రూంలను పరిశీలించారు. అనంతరం అయన హాస్టల్ వార్డెన్లతో మాట్లాడుతూ గవర్నమెంట్ వారి నుండి పిల్లలకు అందవలసిన సంక్షేమాలు అన్ని అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఒక అర్జీ రూపంలో పెనుకొండ కోర్టు యందు ఉన్న మండల న్యాయ సేవా సమితి యందు ఫిర్యాదు చేసిన తక్షణమే సహాయక చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి టీచర్లు , కోర్టు స్టాఫ్ పాల్గొనడం జరిగినది.

## వైఎస్ఆర్సిపి నాయకులు సోంపల్లి వెంకటేశులు మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని వెంకటాద్రి పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ తండ్రి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సోంపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు, కన్వీనర్ మచ్చన్న, మాజీ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, కలిసి వెంకటేశులు మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పలువురు అధికారులను కలిసిన టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాసులు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ను, గుంతకల్లు మున్సిపాలిటీ కమిషనర్ను తదితర పోలీస్ ఆఫీసర్లను తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలపాడు వెంకటేశులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి కి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అదుపుతప్పి బ్రిడ్జిపై నుండి కాలువలోకి పడిపోగా గంగాధర్ (30) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కళ్యాణ దుర్గం మండలం ముద్దినాయన పల్లి గ్రామా నికి చెందిన మృతుడు గంగాధర ఆదివారం జరిగే భార్య శ్రీమంతానికి అనంతపురం నుండి పొట్టేలను కొనుగోలు చేసి మృతుడు గంగాధర ద్విచక్ర వాహనంలో తిరిగి సొంత గ్రామానికి బయలుదేరగా కాలువపల్లి బ్రిడ్జికి ఢీకొనడంతో కాలువలోకి పడిపోవడంతో తలకు కాళ్లకు చేతులకు తీవ్రగాలై అక్కడక్క డ మృతి చెందాడని తెలిపారు. ఈ విషయా న్ని బంధువులకు తెలపడంతో మృతుడు భార్య నాకు ఇంక దిక్కు ఎవరంటూ బోరున విలపించింది. బంధువుల రోదనలతో పలువురిని కంటతడి పెట్టించింది.



# సంబంధం లేని విషయాల్లో పరిటాల కుటుంబాన్ని లాగితే ఊరుకోం..

- అనంతపురం రూరల్ మండల టీడీపీ నాయకుల ఆగ్రహం..
- రాచానపల్లి స్మశానవాటిక ఆక్రమణ అంటూ వచ్చిన కథనాలపై మండిపాటు..
- ఎక్కడ ఏం జరిగినా పరిటాల కుటుంబంపై నెపం నెట్టడం అలవాటైంది..



**అనంతపురం,మేజర్ న్యూస్** : ఎక్కడ ఏం జరిగినా.. అందులో ఎలాంటి సంబంధం లేకపోయినా.. పరిటాల కుటుంబాన్ని లాగడం వైసీపీ నాయకులకు, వారి అనుకూల పత్రికకు అలవాటైందని అనంతపురం రూరల్ మండల టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాచానపల్లిలో ఎస్సీల స్మశానవాటిక కబ్జా అంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనం పై వారు తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ.. మాకు విలేకరులు అంటే చాలా గౌరవం ఉందని.. కానీ ఇలా ఏకపక్షంగా వార్తలు రాయడం సరైంది కాదన్నారు. స్మశాన వాటికలో ఎవరో స్థలం చదును చేస్తే.. దానిని ఆక్రమించారని వార్త రాశారన్నారు. అది కూడా పరిటాల సిద్ధార్థ చెప్పారని చేస్తున్నట్టు.. తహసీల్దార్ కూడా అనుమతులిచ్చినట్టు ఎలా చెప్తారన్నారు. వాస్తవంగా అక్కడ స్థలం చదును చేసిన వీరాంజనేయులు ఇప్పటికే పంచాయతీకి ఒక వివరణ కూడా ఇచ్చారన్నారు. స్థానికంగా ఉన్న కొందరు దళితులు స్మశాన వాటికలో పిచ్చిముక్కలు అన్ని పెరిగిపోయాయని... వాటిని తొలగించి చదును చేసి ఫెన్సింగ్ వేయించాలని కోరితే వీరాంజనేయులు ఈ పని చేసినట్టు వివరించారు. ఆయనే స్వయంగా లిఖితపూర్వకంగా వివరణ కూడా ఇచ్చారన్నారు. మరి అలాంటప్పుడు ఇక్కడ పరిటాల కుటుంబం ఏ విధంగా వచ్చిందో మాకు అర్థం కావడం లేదన్నారు. పైగా తహసిల్దారు, పంచాయతీ కార్యదర్శి కూడా ఎవరికి ఈ భూమి రాసి ఇవ్వలేదని.. ఇక్కడ ఎవరైనా ఎలాంటి పనులు చేపట్టినా చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. మరోసారి ఇలా పరిటాల కుటుంబం పై అబాండాలు మోపినా.. పరిటాల కుటుంబం పేరు చెప్పి ఎవరు ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా.. వెంటనే ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే సునీతతో పాటు ఆమె కుమారులు ఎప్పుడూ ఇలాంటి వాటిని ప్రోత్సహించరన్నారు. మరోసారి ఇలాంటి నిరాధార కథనాలు రాస్తే చట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు.

# 2వ రోజు స్కాట్ శిక్షణలో ప్రథమ చికిత్సపై అవగాహన

- స్కాట్ శిక్షణ విద్యార్థులకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ భోజన సదుపాయం



**లేపాక్షి మేజర్ న్యూస్** : మండల పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కాట్ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు సిబ్బందికి రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో (ఉదయం ,మధ్యాహ్నం , రాత్రి) మూడు పూట్ల లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రెండవ రోజు పిల్లలకు తాళ్ళను ఎలా ముడివేయాలి వాటి యొక్క ఉపయోగాలు, దిక్సూచి ని ఎలా ఉపయోగించాలి,ప్రథమ చికిత్స గురించి వివరించడం జరిగినది. పిల్లలకు తాళ్లల్లో ముడి వేయడం వలన ఉపయోగాలు ప్రమాదంలో ఉన్న పిల్లలను ఎలా కాపాడాలి ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలి అనే అంశాలను లీడర్ ఆఫ్ ది కోర్స్ ప్రసాద్ , నాగరాజు , జిల్లా సెక్రెటరీ ఎన్.గిరిధర్ స్కాట్ ఉపాధ్యాయులు తెలియజేశారు. అదేవిధంగా రమామణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజ సేవకులు ,కరణం రమానందన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రుచి శుచికరమైన భోజనసదుపాయము ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని శిక్షణ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్బారావు (రమా నందన్ ను) అభినందించారు.అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం 21-10-24 సోమవారం రోజు విద్యార్థులు, భారత్ స్కోట్స్ , గైడ్స్ టీం ఆర్గనైజషన్ మెంబెర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, సభ ఏర్పాటు చేయండి జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా అధికారులు హాజరు అవుతారు.అదేవిదంగా 5 రోజులు పాటు భోజన వసతి కల్పించిన లేపాక్షి ఆలయచైర్మన్ కరణం రమానందన్ అందుబాటులో లేనందున వారి తండ్రి కరణం విజయరావు ని చోళసముద్రం గ్రామం ఆయన నివాసం లో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొనాలని జిల్లా కార్యదర్శి, గైడ్స్,ఆర్గనైజషన్ టీం సభ్యులు ఆహ్వానించడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కలకలం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పాము కలకలం సృష్టించింది. ఆసుపత్రి ఆవరణంలో చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో అందులో నుంచి ఆసుపత్రిలోకి వచ్చి కలకలం సృష్టించింది. ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తమై పామును చంపివేయడం జరిగింది.అయితే పాముతో ఎవరికి అపాయం జరగక పోవడం సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.ఇప్పటికైనా ఆసుపత్రి చుట్టూ ప్రాంతం శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ..

అనంతపురం, మేజర్ న్యూస్ : ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, గుంటూరు, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్10, ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8 , ట్రేడ్స్‌మన్, 10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు గుంటూరు (ఆంధ్రప్రదేశ్)లోని, స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహించబోతోంది. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత. సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాలి. www.joinindianarmy.nic.inలో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కి సంబంధించిన అన్ని పత్రాలు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, ఫెయిర్ మరియు పారదర్శకంగా ఉంటుంది మరియు అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసే టౌట్స్/మోసగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండాలి. హార్డ్ వర్క్ మరియు ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్‌లు మరియు ఏజెంట్‌లకు ఎలాంటి పాత్ర ఉండదు మరియు అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.

# శివపురంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని సీ.బండమీదపల్లి పంచాయితీలోని శివపురం గ్రామంలో శనివారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. గ్రామానికి మంజూరైన 6 లక్షల రూపాయల నిధులకు చెందిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీఓ నిర్మలా కుమారి,ఈఓఆర్డీ వెంకటలక్ష్మి,ఏపీఓ శ్రీదేవి,టిడిపి నాయకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధి కోసం కృషిచేస్తోందని తెలియజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లు ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు.గ్రామాల అభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేయడంతో పాటు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండమీదపల్లి కాయల రమణ యాదవ్,శివపురం ఎర్రిస్వామి యాదవ్, జయరామ్ యాదవ్, నెట్టికంటి, రామన్న యాదవ్, వెంకటరమణ యాదవ్, చెన్నయ్య,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులపై అమానుషం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అంగన్వాడి చిన్నారులపై అమానుషంగ వ్యవహరించడం సరికాదని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. శనివారం ఐసిడిఎస్ జిల్లా కార్యాలయం ముందు అంగన్వాడి సెంటర్లో దళిత పిల్లల పట్ల కుల వివక్షత గురిచేయడాన్ని నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ పిడి శ్రీదేవి అందుబాటులో లేకపోవడంతో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజాక్షితో బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి అంగన్వాడి బడిలో దళిత పిల్లలను కులవ్యక్షత గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ బాల్యంలోనే కుల రక్కాసి జాడలు మెదలల్లో నాటాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. కంప్యూటర్,హైటెక్ టెక్నాలజీ కాలమంటూనే దళిత,గిరిజనుల పట్ల నేటికి కులవ్యక్షతకు గురి చేయడం క్షమించరానిదన్నారు. సనాతన ధర్మం పాటించి తీరుతామనే నాయకులు తీరు మార్చుకోవాలన్నారు. కుల వివక్షత, అంటరానితనం, బానిసత్వం నుండి ఎస్సీ ఎస్టీలను చైతన్యపరిచే విధంగా ముందుకు పోతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోవిందు.రామ్ దాసు.విజయ్. రామకృష్ణ. వేణుగోపాల్.ఈశ్వరయ్య.వన్నురప్ప.రాము.బొమ్మన్న పాల్గొన్నారు.

